Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 275 విశాఖపట్నం, 20 ఆగస్టు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పారిశ్రామిక వేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారు : సీఎం

శ్రీసిటీ: పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. " 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ.. ప్రపంచ పటంలో నిలుపుతుందని అనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ



చేపట్టాను. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు.

శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్‌లు వచ్చాయి. 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉంది. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం" అని చంద్రబాబు తెలిపారు.

**గోల్డెన్ రేటింగ్ కోసం కృషి**

చెన్నై,

(మిగతా 2లో)

## 23న అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలి : పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామసభల నిర్వహణ, ఉపాధిహామీ తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆగస్ట్ 23న అన్ని పంచాయతీల్లో గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా గ్రామసభల నిర్వహణపై రెండు రోజుల ముందుగా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, వాటి వివరాలను పంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాలు



పొందేవారి హక్కులు,అర్హతలపై అవగాహన కల్పించడం, ఇప్పటికే మంజూరు చేసిన, పురోగతిలో ఉన్న పనులను గ్రామసభల్లో చదివి ప్రజలకు వివరించడం, 2024-25 సంబంధించి కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం, సోషల్ ఆడిట్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి అంశాలపై చర్చించాలని

(మిగతా 2లో)

## భారత ఆర్మీ మాజీ చీఫ్ పద్మనాభన్ కన్నుమూత




చెన్నై, ఆగస్టు 19: ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ సుందరరాజన్ పద్మనాభన్ (83) సోమవారం కన్నుమూశారు. గత కొంత కాలంగా వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ రోజు ఉదయం తమిళనాడు రాజధాని చెన్నైలోని స్వగృహంలో కన్నుమూశారు. పద్మనాభన్ 2000 సంవత్సరం నుంచి 2002 వరకు రెండేళ్లపాటు 20వ ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2002 డిసెంబర్ 31న సుందర రాజన్ ఆర్మీ చీఫ్‌గా పదవీ విరమణ పొందారు. పద్మనాభన్ మృతి చెందిన విషయాన్ని ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

ఆయన 1940 డిసెంబర్ 5న కేరళ రాజధాని తిరువనంతపురంలో జన్మించారు. డిసెంబర్ 13, 1959న ఇండియన్ మిలిటరీ అకాడమీ నుంచి డిగ్రీ పట్టాపొందారు. ఆతన తన కెరీర్‌లో ఎన్నో ప్రతిష్టాత్మక పదవుల్లో పనిచేశారు. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాకముందు పద్మనాభన్.. సదరన్ కమాండ్‌లో జనరల్ కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1960 నుంచి 2002 వరకు.. దాదాపు 43 ఏళ్లపాటు ఆర్మీకి సేవలు అందించారు.

పద్మనాభన్ కెరీర్‌లో 15వ కార్ప్స్ కమాండర్‌గా జమ్మూ కాశ్మీర్‌లో మిలిటెన్సీతో ఆయన చేసిన కృషి దశాబ్దాల కృషి ఎనలేనిది. జూలై 1993 నుంచి ఫిబ్రవరి 1995 వరకు కాశ్మీర్ లోయలో లెఫ్టినెంట్ జనరల్‌గా,15 కార్ప్స్ కమాండర్‌గా జనరల్ పద్మనాభన్ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లో మిలిటెంట్లపై జరిపిన పోరాటాల్లో

(మిగతా 2లో)

## కోవిడ్ రేంజ్‌లో భయపెడుతోన్న మంకీ పాక్స్



కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సం నుంచి ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఇంతలోనే ప్రపంచానికి మంకీపాక్స్ కొత్త సవాల్ విసురుతోంది. ఆఫ్రికా దేశాల్లో హఠాత్తుగా కేసులు పెరిగిపోవడం, మిగిలిన దేశాలకు కూడా ఇది చాపకింద నీరులా వేగంగా వ్యాపిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. డబ్ల్యూహెచ్ఓ ఈ తరహా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడం రెండేళ్లలో ఇది రెండోసారి. 2022లో కూడా మంకీ పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా డబ్ల్యూహెచ్ఓ ప్రకటించింది. ఎం-పాక్స్‌గా పిలిచే మంకీ పాక్స్ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపించడంతో అటు ఆఫ్రికా దేశాలతో పాటు ఇటు ప్రపంచ దేశాలు గజగజ వణికిపోతున్నాయి.

కరోనా తర్వాత అంతటి రేంజ్ లో భయానకంగా ఈ వ్యాధి మారింది. మంకీపాక్స్ వైరస్ ప్రపంచ దేశాలకు విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ ఏజెన్సీ తెలిపిన లెక్కల ప్రకారం జనవరి నుంచి ఆఫ్రికాలో ఎంపాక్స్ కేసులు 18,737కు చేరినట్లు, మృతుల సంఖ్య 541కు చేరినట్లు తెలుస్తోంది. తొలుత ఆఫ్రికాకే పరిమితమైన ఈ ప్రాణాంతక వైరస్ క్రమంగా ప్రపంచమంతా వేగంగా వ్యాపిస్తోందని, అప్రమత్తంగా లేకుంటే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని WHO హెచ్చరికలు జారీ చేసింది. గతంలో కూడా మంకీపాక్స్ వైరస్ వెలుగు చూసినప్పటికీ ఈసారి మరింత ప్రమాదకరంగా మారే ప్రమాదం పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది . ఆఫ్రికా దేశాలతో పాటు మన పక్క దేశం పాకిస్థాన్‌లోనూ ఎంపాక్స్ కేసులు గుర్తించినట్లు WHO ప్రకటించడంతో టెన్షన్ మరింత ఎక్కువైంది.

**దశాబ్దాలుగా ఆఫ్రికాలో మంకీ పాక్స్..**

మంకీ పాక్స్ వ్యాధి ఆఫ్రికా దేశాల్లో దశాబ్దాలుగా ఉంది. మరీ ముఖ్యంగా కాంగో దేశంలో ఈ వ్యాధి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. 1970లో తొలిసారి ఈ వ్యాధి ఆ దేశంలో వెలుగుచూసింది. కాంగోకు చెందిన 9 నెలల బాలుడికి మంకీ పాక్స్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ఇది ప్రపంచంలో ఓ మనిషికి సోకిన తొలి మంకీ పాక్స్ వైరస్ కేసు. వాస్తవానికి పరిశోధనల కోసం తీసుకొచ్చిన కోతుల్లో మొట్టమొదటిసారి ఈ వ్యాధిని 1958లో డెన్మార్క్‌లో గుర్తించారు. అందుకే దీనికి మంకీ పాక్స్ అని పేరు పెట్టారు. మంకీపాక్స్ కేసు 2022లో మన దేశంలో కేరళలో కూడా ఒకటి నమోదైంది. జంతువుల నుంచి మనిషికి.. మనిషి నుంచి మనిషి ఈ వైరస్ వ్యాపిస్తుంది. కోతులు, ఉడతలు, ఎలుకలు కొరకడం, గోళ్లతో గీకడం, వాటికి దగ్గరగా ఉండటం, లేదా సరిగ్గా ఉడకకుండా వాటిని తినడం ద్వారా ఈ వైరస్ వాటి నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ఆఫ్రికా దేశాల్లో తొలినాళ్లలో వేటగాళ్లు ఎక్కువగా ఈ వైరస్ బారినపడినట్లు గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి.

దశాబ్దాలుగా మంకీ పాక్స్ వస్తూ పోతూ కాంగో సహా ఆఫ్రికా దేశాల్లో జనానికి ప్రత్యక్ష నరకం చూపుతోంది. పాత వ్యాధి కొత్త రూపు సంతరించుకొని ఇప్పుడు యావత్ ప్రపంచ దేశాలను భయపెడుతోంది. గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కాంగోలో 27వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. 1100 మరణాలు సంభవించాయి. మంకీపాక్స్ అనే వైరస్ నుంచి ఈ వ్యాధి ప్రబలుతోంది. ఈ కేసులు పెరుగుతుండటంతో ఇది కూడా కోవిడ్ తరహాలో ప్రాణాంతకంగా మారే అవకాశముందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

(మిగతా 2లో)

## రక్షా బంధన్ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ ..మరియు ప్రజాపిత బ్రహ్మ కుమారి విశాఖపట్నం సంస్థల ఆధ్వర్యం లో సోమవారం ఉదయం డాక్టర్ ఎల్ బి కాలేజీ ప్రాంగ నం లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్ లో రక్షా బంధన్ మహోత్సవం ఘనంగా జరిగింది తొలుత బ్రహ్మ కుమారి సభ్యులు రమా మరియు ఇతరులు గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య వి.బాలమోహన్ దాస్ ...నరవ ప్రకాశ రావు కి రాఖీ లు కట్టి ఆశీస్సులు పొందారు బాలమోహన్ దాస్ మాటలా డుతూ భారత జా తి పవిత్ర రక్షా బంధన్ మహోత్సవం జరుపుకోవడం ద్వారా మానవ తా విలువలు అన్నా చెల్లెల్లా అనుబధం.వారి రక్షణ కు పునరంకితం కావాలని కోరారు ఈ పవిత్ర రక్షా బంధన్ మహోత్సవం అన్ని మతాలు ఐక్యంగా జరుపుకోదగిన ద నీ అన్నారు

బ్రహ్మ కుమారీలు ఆహుతులకు లడ్డును అందజేశారు ..ఈ సమావేశం లో నరవ ప్రకాశ రావు....హుస్సన్ ...అహమద్ మున్నర్ ..చాట్లబాబురావు రెడ్డి..డాక్టర్ కే.వి.ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి పోర్టు స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 05వ తేదీ వరకు విశాఖపట్టణం పోర్టు స్టేడియంలో జరిగే ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్మన్ కోసం జరిగే ర్యాలీ విజయవంతంగా



సాగేందుకు అధికారులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి ఆర్మీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అక్కయ్యపాలెం వద్ద గల పోర్ట్ ట్రస్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఈ నెల 25వ తేదీ అర్థరాత్రి నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని, రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన యువత పాల్గొను న్నారని పేర్కొన్నారు. స్టేడియం వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, మొబైల్ టాయిలెట్స్, డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. అభ్యర్థులు వేచి ఉండేందుకు మూడు హాళ్లు, రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా ఆరు హాళ్లను, అవసరమైన ఫర్నీచర్, పెడస్టల్ ఫ్యాన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పటిష్ట బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు

(మిగతా 2లో)

## ఫొటోగ్రఫీ సామాజిక స్పృహకు దోహదం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచం లో ప్రజల జీవన గమనానికి చాయాచిత్ర వారధిగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కు ఫొటోగ్రఫీ ఎంతో దోహదపడుతుందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు విశాఖ బీచ్ రోడ్ లోని విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ లు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఫొటో ఎక్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రఫీ ప్రజల జీవన గమనానికి చాయాచిత్ర వారధిగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కు ఫొటోగ్రఫీ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 19, 20వ తేదిలలో వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ విశాఖ మ్యూజియం లో ప్రజల సందర్శన కొరకు ఫొటోగ్రఫీ ప్రదర్శనను రెండు రోజులు పాటు నిర్వహిస్తునందుకు అసోసియేషన్ ప్రతినిధులను అదనపు కమీషనరు అభినందించారు. ఫొటో

(మిగతా 2లో)



# సమాజ సేవకు ఖాదర్ బాబాకు సన్‌రైజ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పలువురు పేదలకు సమాజ సేవలు అందిస్తూ.. మరో వైపు VRO గా ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ప్రజలకు పలు సూచనలు ఇస్తూ , ఉద్యోగ విధులలో పలు కలెక్టర్ల చే ప్రశంసలు అందుకొని ప్రశంసాపత్రంలు పొందుతూ, చిన్న వాల్తేర్ కి చెందిన సమాజ సేవకుడు ఖాదర్ బాబాకి SUNRISE UNIVERSITY గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. విశాఖ పబ్లిక్ లైబ్రరీలో ఈ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. పలు రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి యూనివర్సిటీకి సిఫారసు చేస్తున్నట్లు డాక్టర్.చిన్నారావు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్. అర్జున, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, తదితరుల చేతులమీదుగా ఖాదర్ బాబా గారు ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అనంతరం డాక్టర్. ఖాదర్ బాబా గారు మీడియా తో మాట్లాడుతూ తాను కొన్ని సంవత్సరాలనుండి మహమ్మదీయ యూత్ కమిటీ సభ్యులతో కలిసి పేదలకు అన్నదానం, ఆర్థిక సహాయాలు మరియు కరోనా కష్టకాలంలో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారవి యూత్ అందరి సహకారంతో

ఒక వెహికల్ ను కొనుగోలు చేసి దాని ద్వారా ఎమర్జెన్సీ సమయంలో అవసరం ఉన్నవారికి ఆక్సిజన్ సిలిండర్ పంపిణీ చెయ్యడం మరియు మృతదేహములు తరలించడం, అదేవిధంగా మహమ్మదీయ యూత్ కమిటీ లో ప్రెసిడెంట్ గా వుంటూ యూత్ అందరి సహకారంతో ప్రతి శుక్రవారం పేదవారికి సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు, పేద మహిళలకు వివాహ కార్యక్రమం నిర్వహించడం, మరియు చిన్న వాల్తేరు గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వడం, మరియు ఉచిత వైద్య శిబిరాలు అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం, ఉచితంగా ఆధార్ ఎన్రోల్మెంట్, పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఏర్పాటు చేయడం ఇంకా ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు చేసి కృషి చేస్తూ తనతోపాటు మహమ్మద్ యూత్ సభ్యులు ఇందులో పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారని, ప్రసంగంలో తెలిపారు.సమాజ సేవ చేయడానికి పదవులు అవసరం లేదని, మేము అధికారం కోసం, పదవుల కోసం, ఆశించడం లేదని,మేము చేసే పనిలో నిజాయితీ ఉంటే పదవులే మమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయని, ఉన్నత అధికారులకు, మరియు రాజకీయ నాయకులకు మా చిన్న వాల్తేరు మొహమ్మదీయ ముస్లిం యూత్ అసోసియేషన్ మీ దృష్టికి తీసుకు వచ్చిన మా సమస్యలను పరిష్కరిస్తారని అభ్యర్థిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు డాక్టర్ shaik .ఖాదర్ బాబా.

## రక్షా బంధన్ సందర్భంగా ఆన్‌లైన్ కవితా సమ్మేళనం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆగస్ట్ 19, 2024, సోమవారం, ఉదయం 9 గంటలకు, ఆన్‌లైన్ కవిత్వ సదస్సు నిర్వహించబడింది మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుజరాత్ ప్రత్యేక అతిథి డాక్టర్ గులాబ్‌చంద్ పటేల్ హాజరయ్యారు. శ్రీమతి రాగిణి రాగం ద్వారా వి శర్మ గారు సరస్వతీ వందన ముంబయికి వచ్చారు. విశిష్ట అతిథులకు ఘనస్వాగతం. విశిష్ట అతిథుల పరిచయం. సంస్థ అధినేత డాక్టర్ శైలేష్ వానియా శైల్ పుష్పాంజలి ఘటించారు. మొత్తం 39 మంది కవులు ఈ వాట్సాప్ గ్రూప్‌లో పాల్గొన్నారు. 100,000 మంది వ్యక్తులతో కూడిన యోగ్యతా పత్రాన్ని డా. శైలేష్ వానియా శైల్ పంపిణీ చేసారు 6 గంటలకు జాతీయ గీతం ఫోరమ్ ఆర్ మెహతా భారత్ మాతా కీ జై నాద్ అనే శబ్దంతో వీడ్కోలు పలికారు.

# మన ఊరు - మన విద్యార్థులు - మన సేవలలో భాగంగా ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన ఎన్‌ఎల్‌సిఐఎల్ సీఎండీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీఎండి, ఎన్ఎల్‌సిఐఎల్ శ్రీ ప్రసన్న కుమార్ మోటుపల్లి "మన ఊరు-మన విద్యార్థులు-మన సేవలు" నైవేలిలోని పాఠశాల పిల్లలకు ఉచిత బస్సు సేవలను అందించే పథకాన్ని ప్రకటించారు.

ఎన్ఎల్‌సిఐఎల్‌లో దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా మరియు ఉత్సాహంగా జరిగాయి. ఫంక్షనల్ డైరెక్టర్లు & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సమక్షంలో టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎన్ఎల్‌సిఐఎల్ సీఎండి శ్రీ ప్రసన్న కుమార్ మోటుపల్లి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు.



అనంతరం భారతి స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్సవ పరేడ్‌ను కూడా ఆయన పరిశీలించి గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరించారు.

ఎన్ఎల్‌సిఐఎల్ సీఎండి శ్రీ ప్రసన్న కుమార్ మోటుపల్లి తన ప్రసంగంలో, జాతిపిత, మహాత్మా గాంధీ మరియు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులందరికీ నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యానికి కారణం.

దేశం యొక్క శక్తి సామర్థ్యాలపై మాట్లాడుతూ, 1947లో స్వాతంత్ర్యం వచ్చేనాటికి 1.36 జిడబ్ల్యూగా ఉన్న దేశం యొక్క మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 482 జిడబ్ల్యూకి పెరిగిందని అన్నారు. 1956 నుండి ఆరు దశాబ్దాలకు పైగా ఈ ప్రయాణంలో ఎన్ఎల్‌సిఐఎల్ అంతర్భాగమని ఆయన అన్నారు. ఎన్ఎల్‌సిఐఎల్ 2030 నాటికి మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 20జిడబ్ల్యూ కంటే ఎక్కువ మరియు మైనింగ్ సామర్థ్యాన్ని సంవత్సరానికి 100 మిలియన్ టన్నులకు విస్తరించాలని యోచిస్తోంది.

ఎన్ఎల్‌సిఐఎల్ 2023-24 సంవత్సరానికి అద్భుతమైన ఆర్థిక ఫలితాలను అందించడం గర్వించదగ్గ విషయం, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, గత 10 సంవత్సరాలలో పన్నుకు ముందు అత్యధిక లాభం 62% మరియు పన్ను తర్వాత లాభంలో 48% వృద్ధిని సాధించింది. అలాగే, ఎన్ఎల్‌సిఐఎల్ 2024-25 ఆర్థిక సంవత్సరం క్యూ1లో ఆర్థిక ఫలితాలను ప్రకటించింది మరియు పన్ను తర్వాత లాభం రూ.566.69 కోట్లు, అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో రూ.413.57 కోట్లుగా ఉంది, ఇది 37.02% వృద్ధిని నమోదు చేసిందని ఆయన చెప్పారు. .

శ్రీ ప్రసన్న కుమార్ ఒడిశాలోని ఝార్సుగూడ మరియు సంబల్‌పూర్ జిల్లాల్లో బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం మరియు రాజస్థాన్ (810 మెగావాట్లు) మరియు గుజరాత్‌లోని ఖవ్డా (600 మెగావాట్లు) వద్ద పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో సహా ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క దీర్ఘకాలిక ప్రణాళికలను వివరించారు.

వాణిజ్య బొగ్గు గనుల వేలంలో మచ్చకట బొగ్గు గనిని భద్రపరచినందుకు మొత్తం ఎన్ఎల్‌సిఐఎల్ బృందాన్ని ఆయన అభినందించారు, ఇది మొత్తం 1377 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వను కలిగి ఉంది, ఇది సంవత్సరానికి 30 మిలియన్ టన్నుల గరిష్ట ఉత్పత్తి సామర్థ్యంతో అగ్రస్థానంలో నిలిచింది. దేశంలో ఐదు అతిపెద్ద బొగ్గు గనులు. అలాగే, నైవేలిలో కొత్త లిగ్నైట్ ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్, TPS-II 2వ విస్తరణ పైప్‌లైన్‌లో ఉందని ఆయన తెలియజేశారు. ఇంకా, 500 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత పవర్ స్టేషన్ మరియు 2000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయడానికి రాజస్థాన్ రాజ్యవిద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందం కూడా కుదిరింది.

భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు అనుగుణంగా, భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి పైలట్-స్కేల్ ప్రాజెక్ట్‌ను స్థాపించడానికి ఎన్ఎల్‌సిఐఎల్ కూడా సిద్ధమవుతోంది, ఇందులో ఎలక్ట్రోలైజర్‌కు శక్తినివ్వడానికి 4 ఎండబ్ల్యూ సోలార్ ఇన్‌పుట్‌ను ఉపయోగించడం, పర్యావరణ అనుకూలతకు ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది. శక్తి పరిష్కారాలు.అసోంలో 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పంప్ స్టోరేజీ సిస్టమ్స్, థర్మల్ పవర్ స్టేషన్లలో బయోమాస్ గుళికల వినియోగాన్ని అంచనా వేయడం, ఫ్లోటింగ్ సోలార్‌ను ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలను కూడా ఆయన వివరించారు. పర్యావరణం. ఎన్ఎల్‌సిఐఎల్ సంస్థ యొక్క బలమైన వ్యాపార ప్రొఫైల్‌ను సూచిస్తూ సిఆర్ఐఎస్ఐఎల్ నుండి ఎఎఎ రేటింగ్‌ను పొందిందని ఆయన చెప్పారు. ఎన్ఎల్‌సిఐఎల్ తన లక్ష్యాలను సాధించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టిన మరో కీలక అంశం ప్రాజెక్ట్ అమలు.

హ్యూమన్ క్యాపిటల్ అవార్డులు, జిఇఇఎఫ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ అవార్డు 2024, 2023 సంవత్సరానికి పిఎస్‌యు అవార్డు మరియు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఛాంపియన్ అవార్డుతో సహా ఎన్ఎల్‌సిఐఎల్ గెలుచుకున్న అవార్డులను శ్రీ ప్రసన్న కుమార్ జాబితా చేసారు. ఎన్ఎల్‌సిఐఎల్ కూడా సిఎస్ఆర్ కోసం రూ.47.36 కోట్లు ఖర్చు చేసింది. ఎఫ్‌వై 2023-24, సంక్షేమ పథకాలతో పాటు, అతను తెలియజేశాడు.

నెయ్‌వేలి టౌన్‌షిప్‌లోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నేవేలి ఆర్చ్ గేట్ మరియు మందారకుప్పం నుండి వారి సంబంధిత పాఠశాలల వరకు ఎన్ఎల్‌సిఐఎల్ పాఠశాల విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించడం ద్వారా హెతన్ ఒక ఆనందకరమైన వార్తను అందించారు. నైవేలి ఆర్చ్ గేట్ మరియు మందారకుప్పం నుండి నైవేలి టౌన్‌షిప్‌లోని తమ పాఠశాలలకు ప్రతిరోజూ తమ పాఠశాలలకు వెళ్లే దాదాపు 1000 మంది పాఠశాల విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతారు.

ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క సీనియర్ మోస్ట్ వర్కర్ ఎస్. చంద్రిక, అటెండర్ స్పెషల్ గ్రేడ్-ఎ, మెడికల్ బ్రాంచ్, ఆమె జీవిత భాగస్వామి, ఆర్. సంజీవితో పాటు, సత్కరించారు. వికలాంగులకు (దివ్యాంగులకు) ట్రై సైకిళ్లను అందజేశారు.

శ్రీ సురేష్ చంద్ర సుమన్, డైరెక్టర్ (గనులు మరియు పి అండ్ పి అడిల్. ఛార్జ్), శ్రీ సమీర్ స్వరూప్, డైరెక్టర్ (హెచ్ఆర్), శ్రీ ఎం. వెంకటాచలం, డైరెక్టర్ (పవర్), శ్రీ ప్రసన్న కుమార్ ఆచార్య, డైరెక్టర్ (ఫైనాన్స్) మరియు శ్రీ అప్పకన్నుగోవిందరాజన్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ , ఎన్ఎల్‌సిఐఎల్, ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు మరియు విద్యార్థులకు సుదీర్ఘ సేవా పురస్కారాలు, విశ్వసనీయ సేవా పురస్కారాలు మరియు ప్రత్యేక అవార్డులను అందించింది.

ఎన్ఎల్‌సిఐఎల్ ఉద్యోగులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, అధికారులు మరియు సూపర్‌వైజర్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలు, ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం, డబ్ల్యూఐపిఎస్ ఫోరమ్ మరియు నైవేలి వాసులు భారతి స్టేడియంలో పాల్గొన్నారు. వేడుకలకు సాక్షి. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన రంగుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఎన్ఎల్‌సిఐఎల్ జనరల్ హాస్పిటల్‌లోని ఇన్ పేషెంట్‌లకు నైవేలి లేడీస్ క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## పారిశ్రామిక వేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారు : సీఎం

కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. " శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లనివాతావరణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది.

**పైప్‌లైన్ల ద్వారా ఏసీ!**

కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాలు ఇచ్చారు. ప్రస్తుతం ఇంటింటికీ నీరు, విద్యుత్, ఫైబర్ నెట్ అందిస్తున్నాం. గ్యాస్ మాత్రమే కాకుండా ఏసీ కూడా పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

## 23న అన్ని పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించాలి : పవన్ కళ్యాణ్

అన్నారు. గ్రామసభల్లోని సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా భీమిలి డిఎల్డిఓ బి.లక్ష్మీపతి మాట్లాడుతూ గ్రామసభల ద్వారా మంచి జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగిస్తే గ్రామసభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతారని సూచించారు. అలాగే గ్రామ సభల నిర్వహణ, వాటి వలన కలిగే ప్రయోజనాలపై వీడియో ద్వారా ప్రజల సెల్ ఫోన్లకు సమాచారాన్ని పంపితే మరింత మంది ప్రజలు గ్రామసభలకు విచ్చేసే అవకాశం ఉందని ఆయన ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ బి.ఎస్.రవీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వి.ఎ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ కృష్ణారెడ్డి, డిఎల్డిఓలు ఆర్.పూర్ణిమాదేవి, బి.లక్ష్మీపతి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్మీ మాజీ చీఫ్ పద్మనాభన్ కన్నుమూత

కీలకపాత్ర పోషించారు. అప్పట్లో ఆయన సారథ్యంలో కశ్మీర్‌లోని మిలిటెంట్ల కార్యకలాపాలు చాలా వరకు అదుపులోకి వచ్చాయి.15వ కార్ప్స్ కమాండర్‌గా ఆయన అందించిన సేవలకుగానూ అతి విశిష్ట సేవా మెడల్ అందుకున్నారు. అనంతరం జనరల్ పద్మనాభన్.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్‌గా నియమితులయ్యారు. అతను ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా నియమించబడక ముందు నార్తర్న్ కమాండ్‌కి, సదరన్ కమాండ్‌కి GOCగా పనిచేశారు. 2002లో పద్మనాభన్ పదవీ విరమణ తర్వాత చెన్నైలో సెటిల్ అయ్యారు.

## కోవిడ్ రేంజ్‌లో భయపెడుతోన్న మంకీ పాక్స్

ప్రస్తుతం మనిషి నుంచి మనిషికి ఈ ఎం పాక్స్ వైరస్ అత్యంత వేగంగా విస్తరించడం యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. గర్భిణి మహిళ ఈ వైరస్ బారినపడితే.. గర్భాశయంలోని శిశువుకు కూడా ఈ వైరస్ వ్యాపించే అవకాశముంది. సెక్స్ కారణంగా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదు. అయితే వైరస్ బారినపడి చర్మపు పగుళ్లు ఉండిన వ్యక్తితో మరో వ్యక్తి చర్మం రాపిడి జరిగితే వైరస్ వ్యాపించే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మంకీ పాక్స్ లక్షణాలు..**

జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, అలసట, వాపుతో పాటు చీము నిండిన పొక్కులు ఎంపాక్స్ వైరస్ సోకిన వ్యక్తుల్లో సాధారణ లక్షణాలుగా కనిపిస్తాయి. ఈ పొక్కులు ముఖంపై మొదలై క్రమంగా శరీరమంతా విస్తరిస్తున్నాయి. సాధారణంగా ఈ పరిస్థితి రెండు నుంచి నాలుగు వారాలు ఉంటోంది. ఏ చికిత్స తీసుకోకున్నా అది తగ్గిపోతుంది కానీ.. ఆ తర్వాత దాని వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కొన్ని సందర్భాల్లో అది ఏకంగా మరణానికీ దారితీస్తుండటం ఆందోళన కలిగించే అంశం. మరీ ముఖ్యంగా రోగనిరోధకశక్తి తక్కువ ఉండేవాళ్లు, అప్పటికే కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైరస్ బారిన పడితే ఇక కోలుకోవడం కష్టంగా మారుతోంది.

కొన్నేళ్లుగా ఆఫ్రికా దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ వ్యాధి.. ఇప్పుడు ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తూ ప్రపంచ దేశాలను హడలెత్తిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యాధి ప్రభావం 116 దేశాలపై ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 15,600 మంకీ పాక్స్ కేసులు నమోదవ్వగా 537 మంది మృతి చెందారు. ఇప్పటి వరకు తూర్పు, పశ్చిమ, మధ్య ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఎం-పాక్స్ ఇప్పుడు అమెరికా, యూరోప్‌కు కూడా వ్యాపించింది. స్వీడన్, పాకిస్థాన్ దేశాల్లోనూ తొలి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అయితే భారత్‌లో ప్రస్తుతం ఈ కేసులు ఏవీ నమోదుకాలేదు.

ప్రస్తుతం ఈ వ్యాధికి ఎటువంటి చికిత్స లేదు. లక్షణాలను బట్టి చికిత్స అందించడం ప్రస్తుతానికి ఉన్న మార్గం. స్మాల్ పాక్స్ కోసం రూపొందించిన మూడు వ్యాక్సిన్స్ మంకీపాక్స్ నివారణకు కూడా కూడా ఆమోదించారు. అయితే వీటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా ధృవీకరించలేదు. ఇప్పుడు ఎం-పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో దీనిపై పరిశోధనకు, వైద్య సాధనాల అందుబాటు పెంచేందుకు నిధుల వెసులుబాటు పెరుగుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎం పాక్స్ కేసులతో ప్రపంచ దేశాలు అలెర్ట్ అయ్యాయి. ఇతర దేశాల నుంచి తమ దేశానికి ఈ వైరస్ సోకకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. మంకీ పాక్స్ కేసులతో అప్రమత్తమైన చైనా.. తమ దేశానికి వచ్చేవారికి స్క్రీనింగ్ టెస్టులు చేస్తోంది.

**భారత ప్రభుత్వం హై అలెర్ట్..**

ప్రపంచ వ్యాప్తంగా మంకీ పాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇటు భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా మహమ్మారిని ఎదుర్కొన్న తరహాలోనే మంకీ పాక్స్ వైరస్ ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు. మంకీపాక్స్‌ను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధతపై ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో హై లెవల్ రివ్యూ నిర్వహించారు. రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలను అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

అయితే భారత్‌లో ప్రస్తుతానికి ఎంపాక్స్ కేసులు నమోదు కాలేదు. అయినప్పటికీ %ఔ.ూ% సూచనల దృష్ట్యా వ్యాధి వ్యాప్తి నివారణకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటామని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అన్ని విమానాశ్రయాలు, ఓడరేవులు, గ్రౌండ్ క్రాసింగ్‌లలోని ఆరోగ్య విభాగాలను అప్రమత్తం చేసింది. మరోవైపు, మంకీ పాక్స్ వ్యాప్తి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల సంసిద్ధతపై పీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ప్రమోద్ కుమార్ మిశ్రా ఆదివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యం, హోం, విపత్తు నిర్వహణ, ఆరోగ్య పరిశోధనల కార్యదర్శులతోపాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## 26 నుంచి పోర్టు స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

వంటి చర్యలు చేపట్టాలని డీసీపీకి చెప్పారు. బారికేడింగ్, ట్రాక్, ఎంక్లోజర్స్, ర్యాలీకి అవసరమైన స్టాండులను ఏర్పాటు చేయాలని ఆర్ %డ% బి అధికారులకు సూచించారు.

వైద్య బృందాలను, రెండు అంబులెన్సులను, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులతో పాటు దగ్గరలో ఆసుపత్రి ఉండేలా ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులకు చెప్పారు. ర్యాలీకి సంబంధించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అనౌన్స్మెంట్ వద్ద హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. కోచ్ లను అందుబాటులో ఉంచాలని డీఎస్డీఓను, వేదిక వద్ద అగ్నిమాపక యంత్రాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎఫ్ఓను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, రెండు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులకు చెప్పారు. హైస్పీడ్ ఇంటర్నెట్, ప్రింటర్లు, ల్యాప్టాపులు, కంప్యూటర్లు ఇతర సామాగ్రి సమకూర్చాలని డీఐఓకు సూచించారు. అల్పాహారం, భోజన ఏర్పాట్లను చేయాలని డీఎస్వోకు చెప్పారు. ప్రతి అధికారికీ అప్పగించిన విధులను బాధ్యతగా వ్యవహరించి ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి మేజర్ శశాంక్, డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర పోలీసు అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ సామాజిక స్పృహకు దోహదం

ప్రదర్శనను తిలకిస్తూ సామాజిక అంశాలకు దోహదపడేలా సందేశాత్మక స్పృహను ఈ ఫోటో ప్రదర్శన కలిగిస్తుందన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శనలోని ఫోటోలను ఉత్సాహంతో ఆశక్తిగా తిలకించడం గమనించిన అదనపు కమీషనరు ఈ సదావకాశాన్ని విశాఖ నగర ప్రజలు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఇటువంటి ప్రదర్శనను తప్పకుండా తిలకించాలని ఆయన కోరారు. ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవం నాడు ప్రజల సందర్శన కొరకు ఉచిత ఫోటో ప్రదర్శన కార్యక్రమాన్ని వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోషియేషన్స్ ప్రతీ సంవత్సరం విశాఖ మ్యూజియం లో నిర్వహించేందుకు జివిఎంసి సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా వుందని జివిఎంసి కమీషనరు తెలిపారని ఈ సందర్భంగా అదనపు కమీషనరు తెలిపారు.

అనంతరం వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అధ్యక్షులు పి.ఎన్.మూర్తి మాట్లాడుతూ రెండు రోజుల ప్రదర్శనలో 300 పైగా ఛాయ చిత్రాలను ఉంచామని, గత ఏడాది ఆగస్టు నుండి నేటి వరకు తీసిన అరుదైన చిత్రాలను ప్రదర్శనలో ఉంచామని, మంగళవారం కూడా ప్రదర్శన ఉంటుందని సందర్శకులు తిలకించాలని కోరారు.

కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టుల కార్యదర్శి జి.తిరుపతిరావు, ఫోటో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## సోదర, సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు

శ్రావణ పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) జరుపుకోవడం వేల సంవత్సరాలుగా మన సాంప్రదాయంలో వస్తున్న ఆచారం.

అక్కా, చెల్లెమ్మ లే కాదు! అన్నదమ్ములు కూడా రక్షాబంధన్ కట్టుకొని ఒక ప్రతిజ్ఞ చేసేవారు.

ఈ ప్రతిజ్ఞ కారణంగానే ప్రపంచంలో గత రెండు వేల సంవత్సరాలుగా జరిగిన రెండు మతాల దాడులను తట్టుకొని మన ప్రాచీన సనాతన ధర్మం నిలబడింది. కానీ! మిగిలిన దేశాలలోని ప్రాచీన సంస్కృతులలో ఇటువంటి ప్రతిజ్ఞ లేని కారణంగానేమో, ఈ రెండు మతాల దాడులలో కనుమరుగైపోయాయి.

ఇంతకీ ఆ ప్రతిజ్ఞ ఏమిటంటారా! రక్షాబంధన్ ను అన్నదమ్ములకు అక్క చెల్లెలు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు రక్షాబంధన్ కట్టుకొని క్రింది ప్రతిజ్ఞ చేస్తారు.

ప్రతిజ్ఞ
నేను నీకు రక్ష
నీవు నాకు రక్ష
మనిద్దరం మన దేశానికి ధర్మానికి రక్ష

ఈ ప్రతిజ్ఞ లోనే మొత్తం మన కర్తవ్యం అంతా ఉంది.

ఈనాడు సమాజంలో అక్కా చెల్లెలు అన్నదమ్ములకు మాత్రమే రాఖీలు కట్టే ఒక పండుగగా మారిపోయింది. ఒకరికొకరు రక్షాబంధన్ గా జరుపుకోవడం లేదు. ఒక్క ఆర్ఎస్ఎస్ లో మాత్రం అందరూ ఒకరికొక రక్షాబంధన్ కట్టుకొని పై ప్రతిజ్ఞ చేస్తూ ఉంటారు.

ఇప్పుడు మన భారతీయులందరూ కులమతాలకు అతీతంగా ఈ ప్రతిజ్ఞ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతి ఒక్కరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలతో.........

మీ నూకల సూర్యప్రకాష్.

## మానవుడే మహనీయుడు! మానవతా దినోత్సవం

**సురేష్ కుమార్ ఎలిశెట్టి, 9948546286**

మానవతకు ఓ రోజేంటి.. అది నీ నైజం.. మనిషి ఇజం.. నిన్ను నిన్నుగా నిలబెట్టే లక్షణం.. కోటానుకోట్ల జీవరాశు లున్న సృష్టిలో మనిషికి మాత్రమే అబ్బిన సలక్షణం.. అందుకే అతడయ్యాడు అంత విలక్షణం..!

మానవత.. మనిషే లేనినాడు ఎక్కడిది ఈ పదం.. మానవతే మనిషి పథం.. అదే అతడి ధర్మం.. మానవ జీవన మర్మం.. నిత్య ఆచరణీయ కర్మం!

అయితే ఇలాంటి ఓ రోజు అవసరమే.. మనిషి తనలోని మనీషిని మర్చిపోతున్న వేళ మానవతకు దూరమై.. ఇహం మరచి...అహం పెరిగి దుష్టచర్యలపై మోహం మితిమీరి మానవుడే దానవుడౌతున్న తరుణంలో నీలోని నిన్ను నిద్రలేపి.. నువ్వు మనిషివి సుమాని గుర్తు చేసేందుకు ఈ దినం.. దీనినే పాటించాలి నువ్వు అనుదినం..!

ఇక్కడ బోధలకు తావు లేదు నేనూ మనిషినే.. ఆ తానులో ముక్కనే.. నువ్వెలా అయితే నేనూ అలాగే.. కొంచెం అటూ ఇటూ.. ఆటు పోటు..!

మానవతే విధమైతే అదే మారని పథమైతే.. మానవుడే మహనీయుడు..!

## కుటుంబ సభ్యులతో రక్షాబంధన్ జరుపుకొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పర్యటనలో ఉన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జె.కె. మహేశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి రక్షాబంధన్ వేడుకను జరుపుకొన్నారు. భీమిలి నోవొటల్ వద్ద కుటుంబ సభ్యులందరూ సందడిగా గడిపారు. ఆయనకు తూర్పుగోదావరి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి. సునీత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల్లో అన్నాచెల్లెళ్లు రాఖీ పండుగను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఆత్మీయంగా ఒకరికి ఒకరు రక్షాబంధన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## 21న జిల్లా విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా విజిలెన్స్ మరియు మోనటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం ఈనెల 21న ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ మరియు మోనటరింగ్ కమిటీ చైర్మన్ ఎ.శ్యామ్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11గంటలకు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ నూతన సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ సమావేశానికి సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 3 వినతులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజలనుండి 3 అర్జీలు( వినతులు) వచ్చినట్లు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తెలిపారు. తన ఛాంబర్ లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూవచ్చిన 3 అర్జీలు ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి అని వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్యలను పరిష్కరించనున్నామని ఆమె స్పష్టం చేసారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో 77 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 77 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జివిఎంసికి సంబంధించి 77 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 10, 3వ జోన్ కు 27, 4వ జోన్ కు 08, 5వ జోన్ కు 09, 6వ జోన్ కు 08, 7వ జోన్ కు 03, 8వ జోన్ కు 04, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 04, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 53, ఇంజనీరింగు విభాగమునకు 10, యు సి డి విభాగానికి 03 కలిపి మొత్తంగా 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనరు డా.వై. శ్రీనివాసరావు, సెక్రటరీ పి.నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు శాంసన్ రాజు, రామమోహనరావు, గోవిందరావు, క్రిష్ణారావు, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, సివిఒ డా.ఎన్.కిషోర్, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, ఎసిపి ఎస్. వెంకటేశ్వరరావు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కరాటే పోటీల న్యాయనిర్ణేతగా వాసుపల్లి శ్రీహరి





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అఖిల భారత కరాటే పోటీల న్యాయ నిర్ణేత ( జడ్జి) గా భీమిలి జోన్ 4 వ డివిజన్ మంగమారి పేటకు చెందిన వాసుపల్లి శ్రీహరి ఎంపికయ్యారు.స్థానికం గా సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 15న హర్యానాపంచకులఒలింపిక్ భవనం లో కటా మరియు కుమిటే విభాగల్లో జరిగిన జడ్జి మరియు రిఫరీ పరీక్షల సెమినార్ లో పాల్గొన్న తాను రెండు విభాగాల్లో ఉత్తీర్ణత చెందానని ఆయన పేర్కొన్నారు.పరీక్షల చీఫ్ గా వ్యవహరించినకరాటే అసోసియేషన్ ఆల్ ఇండియా రిఫరీ కౌన్సిల్ చైర్మన్ పారితోష్ శర్మ తనకు ఎంపిక పత్రం, మెమంటో అందజేశారని ఆయన పేర్కొన్నారు. కాగా అఖిల భారత స్థాయిలో కరాటే చాంపియన్ షిప్ పోటీలకు పోటీలకు విశాఖ వాసి (భీమునిపట్నం) ఎంపిక కావడం పట్ల కరాటే అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కోలా ప్రతాప్, క్రీడాకారులు, స్థానిక ప్రజలు హర్షించి వాసుపల్లి శ్రీహరిని అభినందించారు.

## అభివృద్ధి పనుల్లో ప్రతివారం ప్రగతి కనిపించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధిలో ప్రతి వారం ప్రగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం కావాలని, ప్రతి వారం ప్రగతిలో మార్పులు ఉండాలని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు వంద రోజులు, సంవత్సరం, ఐదు సంవత్సరాల ప్రణాళికలు పక్కాగా రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఆయా ప్రణాళికల మేర అభివృద్ధి జరగాలని ఆయన సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలో జరగాల్సిన పనులు, పెండింగ్ అంశాల పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ప్రధాన రహదారులపై ప్రమాదాలకు తావులేకుండా గుంతలు పూడ్చాలని రహదారులు, భవనాలు శాఖ ఇంజనీరింగ్ అధికారి ఎం జేమ్స్ ను ఆదేశించారు. వాగులు, వంకలు, ఇతర ప్రదేశాలు వద్ద సూచన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. కొటికిపెంట ఏకలవ్య పాఠశాల భవనాలు, నివాస భవనాలు నిర్మాణాలు జాప్యం పట్ల గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాల జాప్యం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. వర్షాలు అనంతరం పి.ఎం జన్ మాన్, గ్రామీన్, అర్బన్ తదితర విభాగాల్లో రెండు వేల గృహాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆయన అన్నారు. గృహాల దశలు విధిగా మారాలని ఆయన పేర్కొన్నారు.

**వారంలో రెండు రోజులు మండలాల్లో పర్యటించాలి**

మండల ప్రత్యేక అధికారులు వారంలో రెండు రోజులు - మంగళ, శుక్ర వారాలు విధిగా మండలాల్లో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల పర్యటనలో భాగంగా ప్రతి అంశాన్ని తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. వాటితో పాటు స్వంత శాఖ పనుల పురోగతి సైతం పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రాధాన్యత అంశాల పట్ల మరింత శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు.

ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు రాజరాజేశ్వరి, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, , జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం పౌర్ణమి పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్టా శతజయంతి ఉత్సవాలు శ్రావణమాసం7వ పౌర్ణమి: సోమవారం సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తో నగర సంకీర్తన అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు, రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో గోపూజ, ప్రదక్షిణలు, త్రిమాతల (లక్ష్మి సరస్వతి కాలి) వార్ల పూజ మూల మంత్రం హోమములు నిర్వహించబడును.అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగా జరిగాయి. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి 64 కలశములతో స్నపనము, అమ్మవారికి పంచామృత అభిషేకాలు శాంతి హోమం, శ్రీ అష్టలక్ష్మి పీఠ వ్యవస్థాపక చారులు శ్రీ పీతాంబర రఘునాథ చెరువు సోమవారం ఆలయ మండపంలో హయగ్రీవ జయంతి సందర్భంగా సామూహిక శ్రీ విష్ణు సహస్రనామాయణ పారాయణం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో'. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణునికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో వైకుంఠ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు చేశారు .శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయం అర్చకులు చాణక్య,శ్రీ హర్ష, తేజ ల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణస్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. ఈ ఉత్సవంలో ఎన్ సిఎస్ ట్రస్ట్ సభ్యులునారాయణంశ్రీనివాస్ ,నీరజ వల్లి దంపతులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే రాఖీ దినోత్సవ వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక తగరపువలస పరిధి బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆధ్వర్యంలో రాఖీ దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. విద్యార్థులు తోటి విద్యార్థినులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసారు. బదులుగా విద్యార్థినులు విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భం వారు నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనం మన కుటుంబాలకు సమాజానికి, దేశానికి, జగతికి రక్ష గా ఉందామని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం నియోజకవర్గం లో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ మహిళలు పలువురు ఎమ్మెల్యేకి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు అన్నదమ్ములు అక్కచెల్లెమ్మల అన్యోన్యత, అనురాగాలు మరింత పెంపొందేందుకు రక్షాబంధన్ దోహదపడుతుందని ఎమ్మెల్యే ప్రతి ఒక్కరు సోదరా ప్రశాంత వాతావరణము నెలకొల్పు కావాలని ఆయన సూచించారు నియోజకవర్గ ప్రజలకు మహిళలకు ఎమ్మెల్యే రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రతి అక్క చెల్లెమ్మకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహన ప్రమాదం.. ఉపాధ్యాయునికి తీవ్ర గాయాలు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ద్విచక్ర వాహన ప్రమాదంలో ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కొత్తపాలెం పంచాయతీ లో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కొత్తపాలెం పంచాయతీలోని జున్నుల మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న జుర్ర బెన్నా స్వామి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వస్తున్న క్రమంలో బొంగూడ గ్రామ సమీపంలో గేదెను తప్పించబోయే క్రమంలో ద్విచక్ర వాహనం (స్కూటీ) అదుపుతప్పడంతో ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడు బెన్నస్వామి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. ముఖము, కన్ను, కాలుకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. స్థానికులు, సహచార ఉపాధ్యాయులకు సమాచారం చేరవేయడంతో ఉపాధ్యాయులు సంఘటన స్థలం నుంచి హుటాహుటీన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి సాయి కృష్ణ ప్రథమ చికిత్స అందించారు. గుండె వద్ద బలమైన గాయం తగలడం వలన ఎక్స్ రే, తీయించి చికిత్స చేయడంతో పాటు, మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పొట్ట కరిగించి, బరువు తగ్గడానికి క్యారెట్ జ్యూస్



ఈ బిజీ జీవితంలో, మనం ఎల్లప్పుడూ మన ఆరోగ్యాన్ని విస్మరిస్తాము. ఇలా చేయడం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. బరువు పెరగడం అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. బరువు తగ్గడానికి, డైటీషియన్లు మరియు నిపుణులు వివిధ రకాల వ్యాయామాలు, ఆహార ప్రణాళికలు మరియు ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు అనే పూర్తి జాబితాను అందిస్తారు. అయితే, బైట్ వర్క్ షెడ్యూల్‌లో ఇవన్నీ అనుసరించడం కొంచెం కష్టంగా మారుతుంది. చివరకు త్వరగా బరువు తగ్గాలంటే ఏం చేయాలో అర్థం కావడం లేదు.

కానీ మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, క్యారెట్ రసం మీకు గొప్ప ఎంపిక. క్యారెట్ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజు మనం దాని యొక్క అనేక ప్రయోజనాల గురించి చెప్పబోతున్నాం. క్యారెట్ జ్యూస్ బరువు తగ్గడానికి దివ్యౌషధం మరియు ఈ రసాన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఉండే డైటరీ ఫైబర్‌కు ఆకలిని నియంత్రించే శక్తి ఉంది. దీని రసం తాగడం వల్ల జీర్ణశక్తి బల పడుతుంది. ఇది మనల్ని అనేక వ్యాధులకు దూరంగా ఉంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

**క్యారెట్ రసం పోషకాలు:** క్యారెట్ జ్యూస్‌లో తగినంత ఫైబర్ ఉంటుంది. విటమిన్ ఎ, కెరోటిన్, బీటా మరియు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో ఉంటాయి. ఇది కాకుండా, క్యారెట్ రసం విటమిన్లు A, C, K, B8, ఇనుము యొక్క మంచి మూలంగా పరిగణించబడుతుంది. క్యారెట్ జ్యూస్‌ని రెగ్యులర్‌గా తాగడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

**క్యారెట్ రసం బరువును ఎలా తగ్గిస్తుంది**

**క్యారెట్ ఫైబర్ యొక్క మంచి మూలం**

క్యారెట్ జ్యూస్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది చాలా కాలం పాటు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా అనిపించడం వల్ల అదనపు ఆహారం కోసం కోరిక తగ్గుతుంది. అలాగే, మీరు అతిగా తినడం నివారించండి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**క్యారెట్‌లో విటమిన్ ఎ లభిస్తుంది:** క్యారెట్ జ్యూస్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో క్యారెట్ జ్యూస్ తీసుకుంటే, వ్యాయామం చేసేటప్పుడు శరీరానికి అదనపు శక్తి లభిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** క్యారెట్ జ్యూస్‌లో ఉండే విటమిన్-సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. క్యారెట్లు విటమిన్ సి యొక్క మంచి మూలంగా పరిగణించబడతాయి. బరువు తగ్గడానికి విటమిన్ సి చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.

**బరువు తగ్గించడంతో పాటు చర్మానికి కూడా మేలు చేస్తుంది :** క్యారెట్ మన చర్మానికి కూడా చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది ఎందుకంటే ఇందులో ఉండే యాంటీఆక్సి డెంట్లు శరీరానికి అనేక ప్రయోజనాలను అందించడంలో చాలా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. రోజూ క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యారెట్ యాంటీఆక్సిడెంట్ల మూలం :** క్యారెట్ రసం శరీరంలో యాంటీఆక్సిడెంట్ల ప్రభావాన్ని పెంచుతుంది మరియు లిపిడ్ పెరాక్సిడేషన్ (శరీరంలోని లిపిడ్లపై ఫ్రీ రాడికల్స్ ప్రభావం) తగ్గిస్తుంది. క్యారెట్ జ్యూస్ రెగ్యులర్ గా తాగడం వల్ల బరువు తగ్గుతారు.

**ఈ విధంగా బరువు తగ్గించే పానీయం సిద్ధం చేయండి :** రసం చేయడానికి, క్యారెట్లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. క్యారెట్‌ను మధ్య నుండి కోసి దాని పసుపు భాగాన్ని తీసివేసి, మిగిలిన క్యారెట్‌ను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఇప్పుడు బీట్‌రూట్‌ను కడిగి, తొక్క తీసి, పొడవాటి మరియు సన్నని ముక్కలుగా కట్ చేసుకోండి. ఒక పెద్ద గాజు పాత్రలో 3 లీటర్ల నీరు తీసుకుని, అందులో క్యారెట్ ముక్కలు, బీట్‌రూట్, 1 టీస్పూన్ ఉప్పు, 1 టీస్పూన్ నల్ల ఉప్పు, 1 టీస్పూన్ ఎర్ర మిరపకాయ మరియు 2 టీస్పూన్ల మెత్తగా రుబ్బిన ఆవాలు వేసి బాగా కలపాలి.

ఇప్పుడు ఈ కూజాను సన్నని గుడ్డతో కప్పి, చక్కటి రంధ్రాలతో మూత పెట్టండి. 4 నుండి 5 రోజులు రోజుకు ఒకసారి ఒక చెంచాతో ప్రతిరోజూ ఈ పానీయాన్ని కదిలించండి. మీరు ఈ కూజాను 2 నుండి 3 రోజులు ఎండలో ఉంచవచ్చు, తద్వారా పానీయం బాగా కలిసిపోతుంది. మీ రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన క్యారెట్ మరియు బీట్‌రూట్ (క్యారెట్ జ్యూస్ బెనిఫిట్స్) జ్యూస్ సిద్ధంగా ఉంది! తర్వాత దీన్ని రోజూ తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడానికి ఇష్టం లేని వారు ఫ్రెష్ జ్యూస్ కూడా తీసుకోవచ్చు.

**బరువు తగ్గడానికి క్యారెట్ జ్యూస్ ఎప్పుడు తీసుకోవాలి :** క్యారెట్ రసం శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది, కాబట్టి ఇది ఎల్లప్పుడూ ఉదయం అల్పాహారం లేదా భోజనం తర్వాత తినడానికి సిఫార్సు చేయబడింది. అల్పాహారంలో క్యారెట్ జ్యూస్ తీసుకోవడం బరువు తగ్గడానికి ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. బరువు తగ్గడానికి లేదా ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిపూట క్యారెట్ జ్యూస్ తీసుకోకండి.

# చాక్లెట్లు తింటే మొటిమలు వస్తాయా?



అందంగా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. దీనికి పురుషులకు, స్త్రీలు అనే తేడా అవసరం లేదు. మంచి ముఖం, ఆరోగ్యవంతమైన చర్మం, అందంగా, ఆకట్టుకునేలా, ముఖం కళగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. అందు కోసం రకరకాల క్రీములు, లోషన్లు, ఫేస్ మాస్కులు కూడా వాడుతుంటారు. మహిళలు మరింత ఎక్కు వగా వివిధ రకాల ఉత్పత్తులు వాడుతుంటారు.

కొందరు ఖరీదైన క్రీములు వాడితేనే అందంగా కనిపిస్తారని, నాసిరకమైన ఉత్పత్తులకు అందం రాదని అంటారు.. అలాగే ముఖం మురికిగా ఉండటం వల్లే మొటిమలు వస్తాయంటారు.. ఇలాంటి చాలా మంది నమ్ముతుంటారు. మరి అసలు నిజాలేనా లేదా అపోహలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఖరీదైన క్రీములే వాడాలి, అప్పుడే స్కిన్ 'యంగ్'గా ఉంటుంది! ఖరీదైన క్రీములే వాడాలని చాలా మంది అనుకుంటారు. మరికొంది అయితే ఖరీదైన క్రీములు వాడితేనే ముఖం అందంగా కనిపస్తుందని, స్కిన్ యంగ్‌గా ఉంటుందని కూడా అంటారు. అయితే ఎంత ఖరీదైన క్రీములు వాడినప్పటికీ ముఖం చర్మం వయస్సు తగ్గించడం సాధ్యం కాదు. అది కేవలం స్కిన్ క్రీము పరిశ్రమల మార్కెటింగ్ జిమ్మిక్కు మాత్రమే అంటున్నారు వైద్యులు. సమతుల్యమైన ఆహారం, చర్మ రక్షణ పద్ధతుల ద్వారా కొంత వరకు అందాన్ని కాపాడుకోవచ్చు. కానీ స్కిన్ వయస్సును తగ్గించుకోలేం. అలాగే ఖరీదైన వాటినే వాడాలన్నది కూడా కరెక్టు కాదు. అయితే ఉత్పత్తులు తీసుకునే ముందు అందులో ఏయే మోతాదులో రసాయనాలు వాడారో చూసుకోవడం కీలకం.

2. నీరు తాగితే చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవచ్చు! ఇది కూడా పూర్తిగా నిజం కాదని అంటున్నారు వైద్య నిపుణులు. చర్మం శరీరంలోని అతిపెద్ద అవయవం. శరీరం అంతటిని కాపాడే కవచం. దుమ్ము ధూళి నుంచి, సూర్యరశ్మి నుంచి చర్మమే రక్షణ కల్పిస్తుంది. అయితే హీట్ స్ట్రోక్, తీవ్ర డీహైడ్రేషన్ వంటి విపరీతమైన సందర్భాల్లో తప్ప తాగు నీరు చర్మాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు.

**3. యాంటీ బ్యాక్టీరియల్ సోప్ చర్మానికి ఉత్తమం!**

ఇది కేవలం అపోహ మాత్రమే. చర్మం యొక్క సహజ మైక్రోబయోమ్ ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి చాలా ముఖ్యమైనది. యాంటీ బ్యాక్టీరియల్ సబ్బులను ఉపయోగించడం వల్ల ఆ సహజ సమతుల్యత దెబ్బతింటుంది అని చర్మ సంబంధిత నిపుణులు చెబుతున్నారు. అవి న్యూట్రల్ సబ్బుల కంటే చర్మంపై కఠినంగా ఉంటాయని అంటున్నారు. బ్యాక్టీరియాలో మంచివి, చెడువి ఉంటాయి. మంచి బ్యాక్టీరియాను కూడా తొలగించడం వల్ల నష్టమే తప్ప లాభం ఏమీ ఉండదని చెబుతున్నారు.

4. చాక్లెట్లు తింటే మొటిమలు వస్తాయని నమ్మడం అపోహ. చాక్లెట్లు తినడం వల్ల మొటిమలు వస్తాయన్నది ఎక్కడా నిరూపితం కాలేదని వైద్యులు చెబుతున్నారు.

5. సూర్యరశ్మి చర్మానికి హానికరం! సూర్యరశ్మి వల్లే విటమిన్ డి అందుతుంది. ఇది ఎముక ఆరోగ్యానికి ముఖ్యం, రోగనిరోధక వ్యవస్థలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే సూర్యుని యూవీ కిరణాల వల్ల చర్మానికి హాని జరుగుతుంది అనేది మాత్రం నిజం. అందుకే సూర్యోదయం సమయంలో లేదా సూర్యాస్తమయం సమయంలో లేలేత కిరణాలు మంచివని వైద్యులు చెబుతున్నారు.

# నిద్ర లేవగానే నీళ్లు తాగే వారికి షాకింగ్ న్యూస్..



మనల్ని మనం ఆరోగ్యపరంగా జాగ్రత్తగా ఉంచుకోవాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. అయితే అధికంగా నీటిని తాగితే జీర్ణ క్రియతో పాటు వివిధ సమస్యలు దూరం అవుతాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ముఖ్యంగా ఉదయాన్నే లేచి నీరు తాగడం సుఖ విరోచనం అవ్వడంతో పాటు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని చాలా మంది నిపుణులు చెబుతూ ఉంటారు. వారి సూచనలకు అనుగుణంగా చాలామంది ఉదయాన్నే లేవగానే నీరు తాగడం అలవాటు చేసుకున్నారు. అయితే తాజాగా ఆరోగ్య నిపుణులు ఓ షాకింగ్ విషయం వెల్లడిం చారు. ఉదయాన్నే లేచిన వెంటనే నీరు తాగితే అనేక ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని వెల్లడించారు. ముఖ్యంగా శరీర జీవక్రియకు చాలా నష్టం చేస్తుందని పేర్కొంటున్నారు. ఆయుర్వేద వైద్యులు ఉదయాన్నే నీటిని తాగే బదులుగా ఉష్ణపన్ అనే విధానాన్ని పాటించాలని సూచిస్తున్నారు.

చాలా మంది ఉదయాన్నే లేవగానే ఎక్కువగా నీరు తాగేస్తూ ఉంటారు. అయితే ఇలా చేస్తే జీవక్రియకు చాలా కీడు చేసినట్టేనని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇలా చేయడం వల్ల కాలేయ పనితీరు బాగా దెబ్బతింటుంది. అంతేకాదు మూత్రపిండాలతో పాటు మెదడు కణాలపై ఒత్తిడి కలిగిస్తుంది. ముఖ్యంగా మెదడు కాండంపై తీవ్ర ప్రభావం చూపి కేంద్ర నాడీ వ్యవస్థకు చేటు చేస్తుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఉదయాన్నే లేవగానే ఓ చిన్న గ్లాసు గోరువెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. నీటిని ఎక్కువ తాగడం వల్ల మంచిదే అయినా ఉదయాన్నే తాగకూడదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఒక్కోసారి దాహం వల్ల మెలకువ వస్తుందని, ఆ సమయంలో నీరు తాగితే పర్లేదని సూచిస్తున్నారు. అలాగే నీటిని ఎలా తాగాలో కూడా చెబుతున్నారు. వారు సూచించే మార్గాలను తెలుసుకుందాం.

**నీటిని ఇలా తాగితే మేలు :** చాలా మంది నిలబడి నీరు తాగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే ఆర్థరైటిస్ సమస్య కూడా వేధించే అవకాశం ఉంది. సాధారణంగా నిలబడి నీరు తాగడం వల్ల నరాలు ఉద్రిక్తతకు లోనవుతాయి. కాబట్టి కూర్చొని నీరు తాగడం శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ముఖ్యంగా మద్యపానం సమయంలో కూడా కచ్చితంగా కూర్చొనే తాగాలని పేర్కొంటున్నారు. అలాగే కూలింగ్ వాటర్‌ను వీలైనంత తక్కువ తీసుకోవాలి. రూమ్ టెంపరేచర్ నీటిని తీసుకోవడం మంచిది. ముఖ్యంగా ఉదయం సమయంలో తప్పనిసరిగా నీళ్లు తాగాల్సి వస్తే కూలింగ్ వాటర్‌ను దూరం పెడితే మంచిది.

# రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారా..



భారతీయ వంటకాల్లో సుగంధ ద్రవ్యాలు ముఖ్యపాత్ర వహిస్తాయి. ఇవి ఆహారానికి రుచి, వాసనను అందిస్తాయి. అంతేకాకుండా అనేక ఆరోగ్య లక్షణాలు కలిగి ఉంటాయి. కరివేపాకును అనేక రకాల వంటలలో ఉపయోగిస్తారు. దీనిని వంటల్లో వేయడం వల్ల మంచి సువాసన, రుచి పెరుగుతుంది. ఇది వంటలకు కొత్తరూపు తీసుకువస్తుంది.

కరివేపాకు నూనె.. ఒరేగానో ఆయిల్, బాసిల్ ఆయిల్ వంటి ఇతర హెర్బ్ ఆయిల్‌ల వలె కరివేపాకు ఆయిల్ కూడా ప్రసిద్ధి చెందింది. ఇది మీ వంటకాలకు తాజా వాసన, రుచిని అందిస్తుంది. అదనంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విరేచనాలు, మలబద్ధకం, వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.


కరివేపాకులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల జుట్టు వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. తాజా కరివేపాకు ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం అదుపుల ఉంటుంది. బరువు తగ్గడంలో కూడా తోడ్పడుతుంది.

కరివేపాకు నూనెను ఎలా ఉపయోగించాలి.. ఆహారంలో రుచి, వాసన కోసం వంట నూనెలో మూలికలను కలుపుతారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కరివేపాకు నూనెను ఉపయోగించడం వల్ల మీ రెగ్యులర్ భోజనం మరింత రుచికరంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

ఇంట్లో కరివేపాకు నూనె ఎలా తయారు చేయాలి? కరివేపాకు నూనె ప్రాథమికంగా ఏదైనా నూనెతో తాజా కరివేపాకు ఆకులను కలిపి తయారు చేయవచ్చు. సంప్రదాయకంగా మీరు వర్జిన్ కొబ్బరి నూనె, తాజా కరివేపాకు ఆకులను కలపడం ద్వారా ఈ నూనెను తయారు చేయవచ్చు.

మీరు ఈ నూనెను ఫిల్టర్ చేయవచ్చు లేదా మిశ్రమ నూనెను ఉపయోగించవచ్చు. మీరు దానిని ఒక గ్లాస్ కంటైనర్‌లో ఉంచి ఎప్పుడైనా ఉపయోగించవచ్చు.

# కళ్లు ఎర్రగా మారి ఉబ్బిపోయాయా?



వర్షాకాలంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇన్ఫెక్షన్ జలుబు, జ్వరం, విరేచనాలకు మాత్రమే పరిమితం కాదు. ఈ వర్షాకాలంలో వచ్చే సమస్యల్లో కండ్లకలక కూడా ఒకటి. ఈ వ్యాధిని జైబంగ్లా అని కూడా అంటారు. ఈ కాలం రాగానే చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతుంటారు. వైద్యుల ప్రకారం.. వర్షాకాలంలో చాలా వైరల్, జెర్మ్స్ గాలిలో తిరుగుతాయి. కండ్లకలక, ఇతర వ్యాధుల ప్రమాదం పెరుగు తుంది. కండ్లకలక కూడా బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్. ఈ సమస్య కళ్ళలో సంభవిస్తుంది.

కండ్లకలక ప్రభావితమైనప్పుడు కళ్లు ఎర్రబడడం, మంటగా మారడం, కళ్లలో నీరు రావడం, కళ్లలో నొప్పి వంటి అనేక లక్షణాలు కనిపిస్తాయి. చాలా సందర్భాలలో కండ్లకలక వలన కళ్ళు ఎర్రగా, వాపుగా మారుతాయి. నొప్పి, నీళ్ళు కళ్లలో ఉంటాయి. ఈ వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకోకపోతే తర్వాత కంటి కార్నియా కూడా దెబ్బతింటుంది.

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరికైనా కండ్లకలక రావచ్చు. ఈ వ్యాధి ప్రధానంగా అంటువ్యాధి. ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే మీరు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.

కళ్లను తరచుగా తాకవద్దు. దీనివల్ల ఇన్ఫె క్షన్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కళ్లకు మందు వేసేటప్పుడు మాత్రమే కళ్లను తాకండి. అలాగే, మీ కళ్ళను తాకడానికి ముందు మీ చేతు లను సబ్బుతో బాగా కడగాలి. పరిశుభ్రత పాటిం చడం ద్వారా సమస్య సులభంగా నయం చేయవచ్చు.

ప్రతిచోటా ఈ శుభ్రత పాటించాలి. అంటే పేషెంట్ ఉపయోగించే టవల్స్, టవల్స్, బెడ్ షీట్లు, దిండు కవర్లు, బట్టలు, గ్లాసెస్ మొదలైనవన్నీ శుభ్రంగా ఉంచాలి. అలాగే వాటిని తాకవద్దు. వీటి నుంచి కూడా వ్యాధికారక క్రిములు వ్యాప్తి చెందుతాయి.

కాలుష్యానికి దూరంగా ఉండండి. ఈ సమయంలో కళ్ల సంరక్షణ చాలా ముఖ్యం. దుమ్ము ధూళికి దూరంగా ఉండటం మంచిది. మీరు ఈ అద్దాలను ఉపయోగించవచ్చు.

జైబంగ్లా ప్రారంభ లక్షణాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. కళ్లు ఎర్రబడడం, నొప్పి, వాపు, నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. డాక్టర్ సలహాతో కంటి

# ఈ మూడు మసాలా దినుసులు వాడితే చాలు, వర్షాకాలం వ్యాధులు దూరం



వర్షాకాలం క్రమంగా తీవ్రత చూపిస్తోంది. భారీ వర్షాలు కొన్ని ప్రాంతాల్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాకాలంలో చాలా రకాల వ్యాధులు చుట్టుముట్టేస్తుంటాయి. సీజన్ మారడంతో సహజంగానే ఇమ్యూనిటీ బలహీన మౌతుంది. ఈ క్రమంలో వర్షాకాలం వ్యాధు ల్నించి సంరక్షించుకునేందుకు ఏం చేయాలి.

వర్షాకాలంలో సహజంగానే వివిధ రకాల వ్యాధుల భయం ఉంటుంది. సీజన్ మారడంతో ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. చాలా వ్యాధుల సమస్య ఉత్పన్నమౌతుంటుంది. జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తీవ్రమౌతుంటాయి. ఈ సమస్యల్నించి రక్షించుకోవాలంటే ముందుగా ఇమ్యూనిటీ పటిష్టపర్చుకోవాలి. ఇమ్యూనిటీ బలంగా ఉంటే ఏ విధమైన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. శరీరంలో నిరోధక శక్తి పెరగాలంటే..కొన్ని మసాలా పదార్ధాలను డైట్‌లో తప్పకుండా చేర్చుకోవాలి. ఇమ్యూనిటీని పెంచేందుకు ఏం చేయాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం..

ఇమ్యూనిటీని పెంచేందుకు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటుంది. ఇమ్యూనిటీ పటిష్టం చేసేందుకు నల్లమిరియాలు అద్భుతంగా ఉపయోగపడతాయని వివిధ ఆయుర్వేద శాస్త్రాల్లో ఉంది. నల్లమిరియాలు రోజూ క్రమం తప్పకుండా తీసుకునే అలవాటుంటే మెటబోలిజం వృద్ధి చెందుతుంది. దగ్గు లేదా గొంతులో గరగర సమస్య ఉంటే నల్లమిరియాలు బాగా ఉపయోగపడతాయి. అటు ఇమ్యూనిటీ కూడా బలపడుతుంది. రోజూ రాత్రి వేళ నిద్రించేముందు నల్ల మిరియాల పౌడర్ కలిపిన పాలు తాగడం మంచి అలవాటుగా చెప్పవచ్చు.

ఇమ్యూనిటీని పెంచేందుకు కావల్సిన మరో పదార్ధం లవంగం. ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి ఇమ్యూనిటీని పటిష్టం చేస్తాయి. వర్షకాలంలో రోజూ లవంగం వివిధ పదార్ధాలతో కలిపి తీసుకోవడం అలవాటు చేసుకుంటే గొంతులో గరగర వంటి సమస్య ఉండదు. ఇమ్యూనిటీ కూడా పటిష్టమౌతుంది.

మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచే మరో పదార్ధం పసుపు. పసుపు ప్రతి ఇంట్లో తప్పకుండా ఉండేదే. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. శరీరాన్ని వివిథ రకాల వ్యాధుల్నించి రక్షిస్తాయి. రోజూ రాత్రి వేళ పసుపు తాగడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది.

# స్వర్గీయ లాలం భాస్కరరావు కాంస్య విగ్రహావిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో ఉమ్మడి విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ లాలం భాస్కర రావు కాంస్య విగ్రహాన్ని లాలం భవానీ భాస్కర్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా ప్రారంభించారు.గ్రామం లో వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన విగ్రహ మందిరమును అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ , యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ,భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు మధ్య లాలం భవానీ భాస్కర్ గారి కుటుంబసభ్యులు,జిల్లా కూటమి నాయకులు తో కలసి ఘనంగా విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భాస్కర్ రావు సమాధి స్మృతివనంను వారి కుటుంబం సభ్యులు తో సందర్శించి గ్రామం లో వారు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమల గురించి స్వయంగా అడిగి తెలుసుకుని ప్రదర్శనకు ఉంచిన చిత్రపటాలను తిలకించిన అనంతరం సమాధిను సందర్శించి సందర్శించి నివాళు లర్పించారు.అందరివాడు, ప్రజలు మనిషి మన లాలం భాస్కర్ రావు - ఆత్మీయ సంస్మరణ సభ లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ మాట్లాడుతు లాలం భాస్కర రావు తో తమకు ఉన్న సత్సంబంధాలను నెమరువేసుకున్నారు. 1994 నుండి తమకు లాలం భాస్కర్ రావు అత్యంత సన్నిహితులు అని మేము కలసి విదేశి పర్యటనలుకు వెళ్ళాము అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నిన్నటి రోజున చంద్రబాబు గారితో పాటు ఢిల్లీ పర్యటన లో ఉండగా లాలం భాస్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమమునకు హాజరు అవుతున్న అని తెలియజేయగానే విశాఖ జిల్లాలో తెలుగుదేశం పార్టీ కి గొప్ప నాయకులు అని కొనియాడారు అని తెలియజేశారు.ఏనాడూ కుడా వ్యక్తిగత విమర్శలకు పోకుండా పరిపూర్ణమైన రాజకీయాలు చేసిన వ్యక్తులుగా ఎప్పటికి జనంలో ఉంటారు అన్నారు.లాలం భాస్కర్ రావు కుటుంబనికి అన్నీ విధాలుగా అండగా ఉంటాము అని తెలియజేసారు.అనంతరం గ్రామంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నియోజవర్గం టీడీపీ ఇన్చార్జి ప్రగాఢ నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే ముత్యాల పాప, జిల్లా వెలమ సంఘం సభ్యులు, రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల నాయకులు లాలం భాస్కర రావు ఆత్మీయులు, సన్నిహితులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఫౌండర్స్ ఫియస్టా 2024



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సెయింట్ జోసెఫ్ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా ఈ నెల 22 వ తేదీ గురువారం నగరం లోని వివిధ కళాశాలల విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్, ఎక్స్‌టెంపోర్, పోస్టర్ మేకింగ్ పోటీలు మరియు వినోదం కోసం ట్రెజర్ హంట్ నిర్వ హిస్తున్నట్టు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ ప్రోగ్రాం బ్రోచర్‌ను విడుదల చేశారు. విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడం తో పాటు ప్రతిభను ప్రదర్శించడానికి వేదికను అందించడం దీని లక్ష్యమని నిర్వాహకులుతెలిపారు. ప్రోగ్రాం ఆర్గనైజర్లు డాక్టర్ పీ. రమణి లత, కె వసంత సరోజ్ కుమారి, డాక్టర్ పీకే జయలక్ష్మి,స్టూడెంట్స్ జోషిత, దీపిక. నవ్య శ్రీ. రమ్యసాయి చంద్రిక హాజరయ్యారు.

## మట్టి గణపతి పై ప్రజల్లో అవగాహన కొరకు ప్రచార ర్యాలీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మట్టి గణపతి కి జై అనే ప్రచార కార్యక్రమం అనకాపల్లి ప్రధాన రహదారులలో వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఆడారి.కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలతో మట్టి గణపతిని పూజించండి గణపతి కృపకు పాత్రులు కండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడనాడండి. చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి. ప్రధాన రహదారుల గుండా ఈ ప్రచారాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీన జరిగే వినాయక చవితికి మీ ఇంటిలో మీ వీధులలో మట్టితో చేసినటువంటి గణపతులను పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి గణపతి కృపకు పాత్రులు కండి అని నినాదాలు చేశారు. వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5వ తేదీ వరకు అన్ని ప్రాంతాల్లో ఈ మట్టి గణపతి ప్రచార కార్యక్రమాలు చేపడతామని కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రతినిధి కడిమిశెట్టి రాజు కమిటీ నేతలు పి సోమశేఖర్ పట్నాయక్, దాడి బుజ్జి, పెంటకోట వరప్రసాద్ ,కర్రి భరత్, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కళలు అభ్యసించడం వలన మనోవికాసం కలుగుతుంది

### ప్రముఖ సంగీత దర్శకుడు మాధవ పెద్ది సురేష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో కళ్యాణి అకాడమి అఫ్ ఆర్ట్స్ స్థాపించి 22సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రముఖ సినీ సంగీత దర్శకులు భైరవ ద్వీపం, బృందావనం తదితర అనేక చిత్రాలకు సంగీతం అందించిన మాధవపెద్ది సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి అకాడమి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు మరియు అకాడమి ముఖ్యప్రోత్సాహకులు అయిన దాడి రత్నాకర్ చేతుల మీదుగా మాధవపెద్ది సురేష్ ని సత్కరించడం జరిగింది.ఈ సంధర్భంగా సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం లో ఇంత అత్యున్నత స్థాయిలో అకాడమి నీ స్థాపించిన నా మిత్రుడు సంగీత దర్శకుడు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయము అని చిన్నారులకు మన కళలు నేర్పించడం వల్ల మంచి నడవడిక మనోవికాసం కలుగుతుంది అని తల్లిదండ్రులు తప్పకుండా ఆ విధంగా కృషి చేయాలని తెలిపారు, దాడి రత్నాకర్ మాట్లాడుతూ మాధవపెద్ది సురేష్ చాలా చక్కని సలహాలు సూచనలు ఇచ్చారు అని విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలకు కళల పట్ల ఆశక్తి పెరిగే విధంగా వాళ్ళని ప్రోత్సహించాలి అని ఇంత చక్కగా అకాడమి నీ నడిపిస్తునందుకు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ కు అభినందనలు అని తెలిపారు, అకాడమి కరస్పాండెంట్ సంగీత దర్శకులు మరియు జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యులు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ మాధవపెద్ది సురేష్ మన అకాడమి కి ముఖ్య ప్రోత్సహకులుగా కూడా ఉన్నారని ఆయన ఇప్పటి వరకు ఎన్నో మంచి సూచనలు ఇచ్చారు అని అకాడమికి విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించినందుకు చాలా ఆనందం గా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అకాడమి ప్రిన్సిపాల్ నడిగట్ల వెంకట లక్ష్మీ , మరియు అకాడమి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు అనంతరం సమేతంగా అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానానికి విచ్చేసిన విచ్చేసి అమ్మవారిని దర్శించారు వీరిని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకుడు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం రత్నాకర్ వీరికి సాలువ మరియు అమ్మవారి చిత్రపటం జ్ఞాపి కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి నృత్య అకాడమీ వ్యవస్థాపకులు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యం

### గోడ పత్రికల ఆవిష్కరణ



గాజువాక, (విశాఖ సమాచారమ్): కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె .స్టాలిన్ అన్నారు . సోమవారం గాజువాక పరిది చైతన్య నగర్ లో ఏ. ఐ.టి యూ సి జాతీయ సమితి సమావేశా ల గోడ పత్రికల ను సీపీఐ నేతలు ఆవిష్కరించారు . అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ ఉక్కు నగరం లో సెప్టెంబర్ 1 నుంచి మూడు రోజుల పాటు ఏ. ఐ టి యూ సి జాతీయ సమితి సమావేశాలు జరుగనున్నాయి అని, చివరి రోజైన 3 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నగరం లోని సరస్వతీ పార్కు నుంచి ప్రదర్శన , గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశాలలో కార్మికుల సమస్యలపై చర్చ జరుగుతుందని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ, నాయకులు కె. రాజ బాబు, జి. ఆనంద్ , కె. అచ్యుత రావు , అప్పారీ విష్ణు మూర్తి పాల్గొన్నారు.

## వృక్షాబంధన్ తో మహావృక్షాల పరిరక్షణ సాధ్యం

### బి శ్యామల. ఎఫ్ఆర్ఒ. విఎంఆర్ డిఎ

### వృక్షాబంధన్ తో మహా వృక్షాల పరిరక్షణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాధ్యం అని విఎంఆర్ డిఎ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి శ్యామల అన్నారు . సోమవారం ఉదయం విశాఖపట్నం లోని సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న మహా వృక్షానికి రాఖీ కట్టిన తరువాత ఆమె మాట్లాడారు. అతిపెద్ద వృక్షాలకు రాఖీ లు కట్టి రేపటి తరాలకు వారసత్వ సంపద గా గుర్తించి కాపాడుకునేలా చేయాలని ఆమె కోరారు. మహా వృక్షాలన్ని మన జాతి సంపద గా గుర్తించి కాపాడుకోవాలనె ఉద్దేశంతో ప్రతి ఒక్కరినీ చైతన్య పరచడానికి తాము గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ తో కలిసి వృక్షాబందన్ దినోత్సవం నిర్వహించామన్నారు.

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శివాని మాట్లాడుతూ మహా వృక్షాలను కాపాడడం మన బాధ్యత అన్నారు. అవి జీవరాశి మనుగడకు కీలకం అని వివరించారు. మనకు ప్రాణవాయువు ఇచ్చే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం , వాలంటీర్లు జె. రవితేజ, ఐ. కృష్ణకుమారి వ్యూస్ ఎన్ జి ఒ కో ఆర్డినేటర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం లో చోరీ రూ "14 లక్షల 49 వేలు అపహరణ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక తగరపువలస పరిధి అవంతి ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా గల ఎస్ బి ఐ ఏటి ఎం లో ఆదివారం తెల్లవారు ఝామున జరిగిన చోరీలో సుమారు 14లక్షల 49 వేల రూపాయిలు ఆపహరణ కు గురయ్యింది.దీనికి సంబంధించి పోలీస్ లు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుచెందిన ఏటిఎం లో గుర్తు తెలియని దుండగలు లోనికి ప్రవేశించి ఏటిఎం ను విరగగొట్టి దానిలో గల నగదు ను అపంహరించుకుపోయారు. విషయం తెలుసుకొన్న ఏటిఎం నిర్వాహకులు వెంటనే భీమిలి పోలీస్ లకు సమాచారం అందించారు. నేరవిభాగం డీసీపీ వెంకటరత్నం ఆధ్వర్యంలో పోలీస్ లు, క్లూస్ టీమ్ సంఘటన స్థలం కు చేరుకొని పరశీలించారు. దుండగులు సీసీ కెమెరాల వైర్లను కత్తిరించి దొంగతనం చేసినట్లుగా గుర్తించినట్లు పోలీస్ లు తెలిపారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాకర్స్ క్లబ్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమల్ బైద్ జీకి సన్మానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పీఎం పాలెం విశాఖపట్నంలో ముప్పై ఏడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థకు ఈరోజు స్వర్ణోత్సవం వాకర్స్ ఇంటర్నేషనల్ అధికారుల సమక్షంలో ఘనంగా జరిగింది దాదాపు యాభై మంది దాతలు ఈ భవనంలో అత్యంత విరాళం అందించినందుకు గాను దాదాపుగా ఒక కోటి రూపాయల వ్యయం జరిగింది దాతలందరికీ వాకర్ భవన్‌ను బహూకరించిన భామాషా పీన్ తన తరపున జూట్ బ్యాగ్, కేప్‌ను అందజేసి సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ భీమాలీ నియోజకవర్గ ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు హాజరయ్యారు.

## ఘనంగా పీలా జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పీలాగోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి.

ముందుగా పీలా ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ఈవో బండారు ప్రసాద్ మాజీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ మళ్ళ సురేంద్ర పీలా గోవింద సత్యనారాయణ ని సత్కరించారు. తదుపరి సంతోషిమాత దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గారు మాడుగులు నియోజవర్గం ఇంచార్జ్ పివిజే కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కటింగ్ జన్మదిన వేడుకలు ప్రారంభించారు ఈ సందర్భంగా పీలా గోవింద్ గారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం కలిగించిందని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తొందర్లోనే నామినేట్ పదవులతో గౌరవిస్తామని పీలా గోవింద అన్నారు.

ఈ కార్యక్రమంలోగోవింద్ తనయుడు పీలా శ్రీకాంత్, ఉగ్గిన రమణమూర్తి, కాయల మురళి, పెంటకోట రాము, పచ్చి కూర రాము, కర్రీ బాబి, మళ్ళ సీతారాములు, మళ్ళ రాజా 80వ డివిజన్ ఇంచార్జ్, బొడ్డెడ జోగినాయుడు 82వ డివిజన్ ఇంచార్జ్ పోలరపు త్రినాధ్, 83వ డివిజన్ బొద్దపు ప్రసాద్, కొణతాల రత్నకుమారి, సబ్బవరపు గణేష్, మళ్ళ సంతోష్, తలారి కాశి, మొయ్య నూకరాజు, శేఖర్, మేడిశెట్టి నూకరాజు, సురే సతీష్, ఎం ఎస్ ఎన్ ,సందిన సునీల్, నర్సింగ్, కొణతాల నూక నాయుడు, పిట్ల రాజు, ఎస్. భానుచందర్ (అఖి), ఆళ్ల జగతి, బెల్లాన శ్రీనివాస్, షేక్ రియాజ్, పవన్, కర్రీ నాయుడు, వేగి కృష్ణ, దొర, సూర్య, మణికంఠ, గణేష్, కిరణ్, మరియు అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘటాల ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో కొట్నీ వీధి లో వెలిసిన శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండగ మహోత్సవం ఈనెల 22న జరుగునున్న సందర్భంగా, ఘటాలు ఊరేగింపును శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఆలయ చుట్టుపక్కల అన్ని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో .ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్నీ పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్). తలారి, పీలా నాగ శ్రీను, లక్ష్మీప్రసాద్, కొట్నీ కొండలరావు, ధర్మకర్తలుగా ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, కోరుకొండ సంతోష్, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్ , కొట్నీఅయ్యన్న దొర, కొట్నీ రాంబాబు. కొట్నీసూరిబాబు డొంక దొరికినాయుడు సాయి, హరి, కొణతాల కృష్ణ, కొట్నీ వీధిపంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మౌమిత కు గ్రామీణ వైద్యులు నివాళి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కోల్ కత్తా లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్య చార ఘటన పై భరత మాత కన్నీరు కార్చించింది అని అనకాపల్లి జిల్లా రూరల్ ప్రాక్టిషనర్ అధ్యక్షులు ఆడారి శ్రీనివాస్ అన్నారు..అనకాపల్లి జిల్లా లో గ్రామీణ వైద్యు లు సమావేశం శనివారం.. జరిగింది ఈ సమావేశం లో ఆయన మాట్లాడు తూ పదిమంది కీ ప్రాణాలు కాపాడిన తోటి సోదరి మణి డాక్టర్ మౌమిత ను అతి దారుణంగా చంపిన ఆ రాక్షసుడిన ప్రభుత్వం కఠినం గా వాడిని శిక్షించాలి ని అన్నారు...సెక్రటరీ ఈ దరాడ ఈశ్వర్ రావు మాట్లాడు తూ. దేశ చరిత్ర లో ఇ లాంటి ఘటన ఎప్పుడు జరగలేదు ని.. గాంధీజీ కళలు కన్న ఈ దేశం లో.. ఆడపడుచులు.కు రక్షణ కరువైందని ఆయన బాధ ను వ్యక్తం చేశారు. అనంతరం గ్రామీణ వైద్యులు అందరం 10నిముషాలు.. మౌనం వహిస్తూ ఆమెకు ఆత్మ శాంతి జరగాలిని దేముని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## వాహనదారులు బిఐఎస్ మార్క్ కలిగిన హెల్మెట్లు మాత్రమే వినియోగించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ద్విచక్ర వాహనాలను వినియోగించే వాహనదారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కలిగిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జి.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్కు కలిగిన హెల్మెట్లు చట్టబద్ధమైనవి మరియు సురక్షితమైనవిగా వాహనదారులు పరిగణించాలని అయన కోరారు.

బిఐఎస్ స్టాండర్డ్స్ లేని హెల్మెట్లను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పించడంతోపాటు, జరిమానాలను విధిస్తామన్నారు. వాహనదారులలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు బి ఐ ఎస్ స్టాండర్డ్ కలిగిన హెల్మెట్లు మాత్రమే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వాసుపల్లి కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ వైసిపి మహిళలు వాసుపల్లి గణేష్ కుమార్ కి రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. మహిళల కే కాకుండా దక్షిణ నియోజకవర్గానికే అన్నగా అండగా నిలబడే వాసుపల్లి గణేష్ కుమార్ నిండు ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని మహిళలంతా కోరారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తనకి రాఖీ కట్టిన ప్రజలకి, తోబుట్టువులందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, దాడులు పట్ల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని మహిళలపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్పొరేటర్ తోట పద్మావతి, వైసిపి నాయకురాలు షబ్బీర్ బేగం, తదితరులు వాసుపల్లి గణేష్ కుమార్ కి రాఖీ కట్టారు.

## అంతర్వేదిలో మత్స్యకారుల వలకు చిక్కిన భారీ టేకు చేప



కోనసీమ జిల్లా అంతర్వేదిలో మత్స్యకారులకు భారీ టేకు చేప చిక్కింది. పశ్చిమ గోదావరి జిల్లా వేములదీవికి చెందిన బలంగం వేంకటేశ్వర్లు బోటుపై కాకినాడ మత్స్యకారులు అంతర్వేది సముద్రతీరంలోకి చేపల వేటకు వెళ్లగా.. భారీ టేకు చేప వలకు చిక్కింది. సుమారు 1800 కేజీల టేకు చేపను చూసి మత్స్యకారులు షాక్ తిన్నారు. ఒడ్డుకు చేర్చడం వారి తరం కాకపోవటంతో క్రేన్ సాయంతో ఈ బాహుబలి చేపను ఒడ్డుకు తీసుకువచ్చారు. భారీ చేప వలలో చిక్కిందని తెలియగానే.. చుట్టు పక్కల ఉన్న జనం ఈ చేపను చూడటానికి ఎగబడ్డారు. ఈ టేకు చేపలు అరుదుగా వలలో పడతాయని మత్స్యకారులు చెప్పారు. అంతర్వేదిలో ఇంత పెద్ద చేప వలకు చిక్కడం ఇదే మొదటిసారి అన్నారు. దీని ధర తక్కువలో తక్కువ మూడు లక్షలు రూపాయలు పలుకుతుందని స్థానిక మత్స్యకారులు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ తో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వి.సి. భేటీ



**విజయనగరం:** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.టి.వి. కట్టమని సోమవారం జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ విద్యా విధానంకు సంబంధించి తాను రచించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కు బహుకరించారు. జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం భవన నిర్మాణ పనులను ప్రారంభించే అంశంపై యీ సందర్భంగా ప్రస్తావించారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్ లో విశ్వవిద్యాలయ సమస్యలను ప్రస్తావిస్తూ కొత్త క్యాంపస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంలో సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయాలు నివేదిస్తానని కలెక్టర్ చెప్పారు.

## భేటీ బచావో బేటి పడావో అనే నినాదం ఎక్కడ : ఏఐఎస్ఎఫ్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జుడా ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున వైద్య విద్యార్థులకు మద్దతు ప్రకటించిన ఏఐఎస్ఎఫ్. ఏఐఎస్ఎఫ్, ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులతో కళాశాల నుండి గాంధీ విగ్రహ వరకు బారి ర్యాలీ నిర్వహించి జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు. నాగరాజు , ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షులు అభిలాష్ మాట్లాడుతూ బేటి బచావో బిబేటి పడావో అనే నినాదం వరకే పరిమితం అవుతుందని 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని దీనికి నిదర్శనమే ఆగస్టు 9వ తారీఖున ఆర్జీ కార్ హాస్పటల్లో ట్రైనీ వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారం అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్, గంజాయి, మద్యపానం , అసాంఘిక నీలి చిత్రాలు , పోర్నోగ్రఫీ అరికట్టడంలో పూర్తిగా విఫలం చందడం వల్లే యువత ఉపాధి లేక వాటికి బానిసై ఇటువంటి అరాచకాలకు పాల్పడడానికి ఇదొక కారణం అవుతుందన్నారు కావున తక్షణమే యువత జీవితాలను నాశనం చేస్తున్న వాటిని అరికట్టాలన్నారు. తక్షణమే మహిళలకు రక్షణ కల్పించే విధంగా ముందు సాగాలని జూనియర్ డాక్టర్స్ డిమాండ్ చేస్తున్న సెంట్రల్ ప్రొడక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు రక్షణ కల్పించేంతవరకు డాక్టర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఏఐఎస్ఎఫ్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వైద్య విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షులు అభిలాష్ , ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్ శ్రీను నాయకులు శేఖర్ ,గ్రేస్ ప్రకాష్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ నియామకాల కోసం 21న జాబ్ మేళ

**విజయనగరం:** పలు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ నియామకాల కోసం ఈ నెల 21న నగరంలోని మహిళా ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ లో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి అరుణ తెలిపారు. తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా పొన్నేరి, పుదువయల్ లో కె.ఎల్.గ్రూప్ ఎస్.కే.సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో 500 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనీ, ఎంపికైన వారు పికింగ్, ప్యాకింగ్, సీలింగ్, సార్టింగ్, లోడింగ్, అన్ లోడింగ్ తదితర విధులు నిర్వర్తించాల్సి వుంటుందన్నారు. ఈ ఉద్యోగాలకు అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వుండాలని పేర్కొన్నారు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు

ఐ.ఐ.ఎఫ్.ఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్, బ్రాంచ్ మేనేజర్ గా పని చేసే నిమిత్తం అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. బ్రాంచి మేనేజర్ పోస్టుకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్ 150 పోస్టులు, బ్రాంచి మేనేజర్ 30 పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు employment.ap.gov.in వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, బయో డేటా, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో ఈ నెల 21న ఉదయం 10 గంటలకు బిసి కాలనీ, మహిళా ప్రాంగణంలో గల ప్రభుత్వ ఐటిఐ కు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 8919179415 మొబైల్ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## ట్రైనీ డాక్టర్ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో శరీరంపై 14 చోట్ల గాయాలు..!



దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అభయ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. గొంతు నులమడం వల్లే ఊపిరాడక అభయ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒంటిపై 14 చోట్ల తీవ్రమైన గాయాలు ఉన్నట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తెలిపారు. బాధితురాలి తల, ముఖం, మెడ, చేతులు, మర్మాంగాలపై ఈ గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కొనఊపిరితో ఉన్నప్పుడు అభయపై అత్యాచారం జరిగినట్లు డాక్టర్లు నిర్ధారించారు. శరీరంపై పలుచోట్ల పంటి గాట్లు, గోళ్ల గీతలు ఉన్నట్లు ఆ రిపోర్ట్‌లో తెలిపారు. ఆహారంలో మత్తుమందు కలిపారా లేదా అనే దానిపై ఫోరెన్సిక్ నివేదిక తర్వాత స్పష్టత వస్తుందన్న వైద్యులు తెలిపారు. అభయకు ఎముకలు విరిగినట్లు నిర్ధారణ కాలేదని వెల్లడించారు. అలాగే మృతురాలి శరీరంలో పలుచోట్ల రక్తం గడ్డకట్టడంతో పాటు ఊపిరితిత్తుల్లో రక్తస్రావం కనిపించినట్లు పోస్ట్‌మార్టం నివేదిక పేర్కొంది. బాధితురాలిని అత్యంత క్రూరంగా మానవ మృగం అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోస్ట్‌మార్టం నివేదిక నిర్ధారిస్తోంది.

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్.. ఆగస్టు 9న హత్యాచారానికి గురికావడం తెలిసిందే. ఆ రోజున మెడికల్ కాలేజీలోని చెస్ట్ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్లో ట్రైనీ డాక్టర్ శవమై కనిపించింది. మరో నిర్భయ ఘటన తరహాలో ఈ ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ దర్యాప్తు జరుపుతోంది. అత్యంత సున్నితమైన ఈ కేసుపై సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్‌ను నాలుగోసారి ప్రశ్నించింది. నలుగురు మెడికల్ కాలేజీ స్టూడెంట్స్‌ను కూడా విచారించింది. ఇక సీబీఐ మహిళా ఆఫీసర్ నిందితుడి ఇంటికి వెళ్లి విచారించారు. నిందితుడికి సైకాలజీ టెస్ట్ చేయాలని భావిస్తోంది సీబీఐ. హత్యాచార ఘటన జరిగిన స్పాట్‌కు వెళ్లి అత్యాధునిక పరికరాలతో స్కానింగ్ నిర్వహిస్తున్నారు అధికారులు.

అటు కోల్‌కతా ఘటనను సుమోటో కేసుగా సుప్రీంకోర్టు స్వీకరించింది. దీనిపై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగస్టు 20న విచారణ జరపనుంది. మంగళవారంనాటి విచారణలో సుప్రీంకోర్టు ఎలాంటి రూలింగ్ ఇవ్వనుందన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంటోంది.

## సంస్కృతభాషతో సమగ్ర వ్యక్తిత్వవికాసం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక యం.వి.పి. కాలనీ లో గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ మరియు పి.జీ.. కళాశాల (అటానమస్) సమావేశమందిరంలో ఘనంగా సంస్కృతభాషా దినోత్సవం నిర్వహింపబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య సత్యవాడ సత్యనారాయణమూర్తి. ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశ్రాంతాచార్యులు విచ్చేసి ప్రసంగించారు. ప్రపంచ విజ్ఞానం అంతా సంస్కృత భాషలో ఉందని, విద్యార్థులు ఇతరశాస్త్రాలతో సంస్కృతభాషకు సంబంధం ఉందని గ్రహిస్తూ, ఉద్యోగ అవకాశములతో భాషాపరిజ్ఞానమునకు కంప్యూటరు ప్రావీణ్యముల ను జోడించి ప్రపంచవ్యాప్తంగా ఉన్నమంచి అవకాశములను పొందడానికి సంస్కృత భాష ఎంతో ఉపయోగ పడుతుంది అని తెలియ చేశారు. అనంతరం శ్రీయుతులు డి దక్షిణామూర్తి గారు, వైస్-ప్రెసిడెంట్, జీవిపి, ఆచార్య కె.యస్. బోస్, ప్రిన్సిపాల్, ముఖ్యఅతిథి ని దుశ్శాలువ తో, జ్ఞాపికతో సత్కరించారు. అతిధి పరిచయం వర్షిని చేయగా, అఖిల, రమాదేవి, సౌజన్య మొదలయిన విద్యార్థులు కార్యక్రమం వ్యాఖ్యానం సంస్కృతంలో నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. విద్యార్థులు, భాషా ప్రాశస్త్యాన్ని కీర్తిస్తూ, సంస్కృతంలో గీతాలు పాడి వినిపించారు. ఆచార్య డి.దక్షిణామూర్తిగారు. నేటి విద్యార్థులు సంస్కారం, విలువలను పెంపొందించుకొని ఉత్తమ సమాజ నిర్మాతలుగా ప్రగతి పథంలో పయనించాలన్నారు. సంస్కృత విభాగం నుండి డా.వారణాసి వేంకటేశ్వరశర్మగారు. డా. యు వి.యస్. యస్. శాస్త్రి. తెలుగు విభాగం నుండి మాట్లాడారు. చిన్ని, బి.యస్.సి విద్యార్థిని సంస్కృతంలో వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమానికి వివిధ విభాగములో నుండి అధ్యాపకులు, కార్యాలయ సహాయక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు, ప్రతి సంవత్సరం ఘనంగా ఏవీఎన్ కాలేజ్ వద్ద లెప్రసీ ప్రేమ సమాజంలో రాఖీ పౌర్ణమి సంబరాలను నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం రాఖీ పౌర్ణమి సందర్భంగా సంస్థ సభ్యులు, వివేకనంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు కలిసి లెప్రసీ ప్రేమ సమాజంలో గల వృద్ధులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కూడా ఇదే లెప్రసీ ప్రేమ సమాజంలో ఈ రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తున్నామని, వారు ఎప్పుడూ అనాధలు కారని వారికి తోడుగా మేమున్నామని తెలియజేశారు. వివేకానంద సంస్థ అనాథ ఆశ్రమంలో ఉండే వృద్ధులకు కూడా రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి వారు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువులు పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం రావాడ గ్రామంలో రీ సస్టేనబిలిటీ సహకారంతో అమలు జరుగుతున్న సేంద్రియ వ్యవసాయ కార్యక్రమానికి అవసరమగు వర్మీకంపోస్టు ఎరువులను ఎకరానికి 4 బస్తాలు లెక్కన 98 రైతులకు 100 ఎకరాలకు 400 బస్తాల వర్మీకంపోస్ట్ . ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాంకీ ఫౌండేషన్ వారు సేంద్రియ వ్యవసాయ కార్యక్రమానికి రావాడ గ్రామాన్ని ఎంచుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని రైతులందరూ వారు తెలియజేసిన సలహాలు సూచనలు పాటించి ప్రాజెక్ట్ అమలుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ మేనేజర్ మహేంద్ర బాబు మాట్లాడుతూ రోజు రోజు కు పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు తగ్గించు కోవాలంటే సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఒక్కటే మార్గమని , సేంద్రియ పద్ధతులు అవలంబిస్తే ఖర్చులు తగ్గించడమే కాకుండా ఆరోగ్యము మెరుగుదలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యమంలో పరవాడ మండల వయసాయ అధికారిని సి హెచ్ చంద్రావతి రైతులకు అవసరమగు సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామ్ కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే.శ్రీకాంత్, కే.శ్రీనివాస్ రెడ్డి, పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా , వ్యవసాయ సలహ కమిటీ మాజీ చైర్మన్ కోన రామా రావు మరియు రైతులు పాల్గొన్నారు.

## వినతులు పరిష్కారానికి జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్



**విజయనగరం:** వినతులు పరిష్కారానికి ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. అన్ని శాఖల నుండి సిబ్బందిని ఒక్కొక్కరు చొప్పున ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు డెప్యూట్ చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజా వినతులు పరిష్కార వేదిక లో భాగంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సి.ఎం.ఓ నుండి కలెక్టర్ కు వచ్చే వినతులను ఆయా సంబంధిత అధికారులకు పంపడం జరుగుతోందని, అర్జీ దారుతో మాట్లాడి, అర్జీదారు సంతృప్తి చెందిన తర్వాతనే వారి ఫోటో తో పాటు సమాధానాన్ని అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన, ఖచ్చితమైన సమాధానాలు ఉండాలని, రీ ఓపెన్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని తెలిపారు. వినతులు వచ్చిన రోజే అధికారులు ఓపెన్ చేయాలని, ఈ రోజు నాట్ ఓపెన్ 8 వినతులు ఉన్నాయని, సాయంత్రానికి అవి జీరో కావాలని తెలిపారు. వినతులు పరిష్కారం లో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎక్కువగా రెవిన్యూ కు చెందిన వినతులే వస్తున్నాయని, తహసిల్దార్లు ఈ విషయం లో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

ఈ వారం రెవెన్యూ శాఖకు సంబంధించిన వినతులే అధికంగా వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 129 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి 90, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 9 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 9, పంచాయితీ శాఖకు 06, అండగా మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

## महिला नेताओं और ब्रह्माकुमारियों ने सीएम चंद्रबाबू को राखी बांधी



**अमरावती (विशाखा समाचार) :** महिला नेताओं और ब्रह्माकुमारियों ने मुख्यमंत्री नारा चंद्रबाबू नायडू को राखी बांधी। राखी पूर्णमी के अवसर पर सोमवार को पार्टी की महिला नेता पूर्व मंत्री पीथला सुजाता, जेडीपी की पूर्व चेयरपर्सन गड्डे अनुराधा, टीडीपी डवाकरा–आंगनवाड़ी इकाई की प्रदेश अध्यक्ष अचंता सुनीथा, कंभमपति शिरिषा और कई ब्रह्माकुमारियों ने मुख्यमंत्री चंद्रबाबू के साथ उंदावल्ली आवास पर राखी बांधी। इस मौके पर सीएम ने उन सभी को धन्यवाद दिया और शुभकामनाएं दीं।

## लोक शिकायत निवारण मंच (पीजीआरएस) पुनः प्रारंभ



**विशाखापट्टनम (विशाखा समाचार) :** कलेक्ट्रेट सभाकक्ष में लोक शिकायत निवारण मंच (पीजीआरएस) पुनः प्रारंभ हुआ। जिलाधिकारी एम. एन.हरेंधीरा प्रसाद की अध्यक्षता में पीजीआरएस कार्यक्रम को आयोजित किया। जिला कलेक्टर एम.एन. हरेंधीरा प्रसाद, संयुक्त कलेक्टर के. मयूर अशोक, जिला राजस्व अधिकारी के. मोहन कुमार, राजस्व मंडल अधिकारी डी. हुसैन साहब, जीवीएमसी, पुलिस अधिकारी जनता से अनुरोध प्राप्त कर रहे थे। कार्यक्रम में उपस्थित विभिन्न विभागों के जिला स्तरीय अधिकारी, जिला सूचना नागरिक संबंध अधिकारी आदि हाजिर हुए।

## वह्कर्स क्लब बिल्डिंग के उद्घाटन समारोह



**विशाखापट्टनम (विशाखा समाचार) :** :पीएम पालेम विशाखापत्तनम आज सैंतीस साल के इंतजार के बाद वॉकर्स इंटरनेशनल के लिए एक सुनहरा दिन था। यह इमारत सभी वॉकर्स के लिए गर्व की बात है। इस इमारत में लगभग पचास दानदाताओं ने योगदान दिया है। इसके लिए मुख्य अधिकारियों ने वॉकर कमल बैद को काफी सम्मानित किया इस निर्माण में सबसे अधिक योगदान भामाशाह पान अक पैनल बेग का है, जिन्होंने अपनी योजना बनाई।

इस कार्यक्रम के मुख्य अतिथि के रूप में तेलुगु देशम पार्टी के भीमाली विधानसभा क्षेत्र के विधायक घंटा श्रीनिवास राव उपस्थित थें।

## गायत्री विद्या परिषद में संस्कृत भाषा दिवस



**विशाखापट्टनम (विशाखा समाचार) :** गायत्री विद्या परिषद डिग्री और पी. जी. महाविद्यालय (स्वायत्त) संगोष्ठी हाल में संस्कृत भाषा दिवस का आयोजन किया गया। इस कार्यक्रम में मुख्य अतिथि के रूप में आचार्य सत्यवदा सत्यनारायणमूर्ति आन्ध्र विश्वविद्यालय, सेवानिवृत्त आचार्य पधारे और अपने वक्तव्य में कहा कि कि संस्कृत भाषा अन्य विज्ञानों से संबंधित है ,दुनिया भर में अच्छी नौकरियां पाने के लिए संस्कृत भाषा बहुत उपयोगी होगी। बाद में श्री डी. दक्षिणामूर्ति गारू, उपाध्यक्ष, जी.वी.पी, आचार्य के.एस. बोस, प्राचार्य जी. वी.पी मुख्य अतिथि को सम्मानित किया । छात्रा हर्षिनि ने अतिथि परिचय दिया तो अखिला, रमाद. वी, सौजन्या आदि छात्राओं ने संस्कृत में व्याख्यान का कार्यक्रम निभाए , इतना ही नहीं कुछ छात्रों ने भाषा का महिमामंडन करते हुए संस्कृत में भजन गाए। आचार्य डी. दक्षिणमूर्ति अपने वक्तव्य में कहा कि आज के विद्यार्थियों को संस्कृति एवं मूल्यों का विकास कर श्रेष्ठ समाज निर्माता के रूप में प्रगति पथ पर अग्रसर होना चाहिए। संस्कृत विभाग से डा.वाराणासि वेंकटेश्वर शर्मा , तेलुगु विभाग से डा.यू.वी.एस.एस शास्त्री जी भी संस्कृत भाषा महत्व को बताए। कार्यक्रम का समापन बीएससी संस्कृत की छात्रा चिन्नी ने किया ।अन्य विभागाध्यक्ष गण, प्राध्यापक गण, विद्यार्थि गण इस कार्यक्रम में भाग लिए।

## रेत की पहाड़ी के लिए पूर्णिमा का सौंदर्य



**विशाखापट्टनम (विशाखा समाचार) :** सत्यदेव के दर्शन हेतु बड़ी संख्या में श्रद्धालु उमड़ पड़े। व्रत कल्याण मंडपम में भक्तों की भीड़। शहर के रेतीले पहाड़ पर स्थित श्री राम सहित सत्यनारायण स्वामी मंदिर में सोमवार को भक्तों की भीड़ उमड़ पड़ी। पूर्णिमा के अवसर पर सभी स्तरों के भक्तों ने भाग लिया और व्रत किये। साथ ही मंदिर की परिक्रमा करने वाले श्रद्धालुओं ने सत्यदेव के दर्शन किये और विशेष पूजा–अर्चना की. हर पूर्णिमा को हजारों भक्त यहां मंदिर की परिक्रमा करते हैं और भगवान से अपनी मनोकामनाएं पूरी करने की कामना करते हैं। मंदिर के ईओ राजा गोपाल रेड्डी के नेतृत्व में सभी व्यवस्थाएं की गईं, जिससे भक्तों को कोई परेशानी नहीं हुई। विशाखापत्तनम पश्चिम के विधायक पीजीवीआर नायडू (गणबाबू) दक्षिण के पूर्व विधायक वासुपल्ली गणेश कुमार। सिंहाचलम देवस्थानम के न्यासी बोर्ड के पूर्व सदस्यों, विशाखा अंतर्राष्ट्रीय हवाई अड्डा सलाहकार बोर्ड के सदस्यों, नेशनल एसोसिएशन ऑफ़ जर्नलिस्ट्स के सचिव गंटला श्रीनुबाबू और अन्य ने मंदिर के चारों ओर परिक्रमा पूरी की।

उन्होंने सत्य के देवता के दर्शन किए और उनकी विशेष पूजा की। मंदिर के पुजारियों ने उन्हें तीर्थ प्रसाद दिया। इतिहास कहता है कि यह मंदिर लगभग 200 साल पहले बनाया गया था। खास बात यह है कि यहां सत्य के देवता की पुरानी और पुरानी मूर्तियां हैं नई, औपचारिक मूर्तियों के साथ।

## भव्य रक्षाबंधन समारोह



श्री स्वामी विवेकानन्द स्वच्छंद सेवा संस्थान, हर वर्ष गर्व से ए.वी.एन. महाविद्यालय में कुष्ठ प्रेम समाज द्वारा राखी पूर्णिमा समारोह का आयोजन किया जा रहा है। इस वर्ष राखी पूर्णमासी के अवसर पर संस्था के सदस्यों एवं विवेकानन्द संस्था के ट्यूशन विद्यार्थियों ने मिलकर लेप्रोसी लव सोसायटी के बुजुर्ग सदस्यों को राखी बाँधी, मिठाइयाँ खिलाई तथा उनका आशीर्वाद लिया। इस अवसर पर संस्था के अध्यक्ष अप्पाराव ने कहा कि हर वर्ष यह रक्षाबंधन समारोह इसी कुष्ठ प्रेम समाज में आयोजित किया जाता है और हम उनके साथ हैं कि वे कभी अनाथ नहीं होंगे। विवेकानन्द संस्था के अनाथालय में रह रहे बुजुर्गों को भी राखी बाँधकर और मिठाइयाँ खिलाकर आशीर्वाद दिया गया। इस कार्यक्रम में संस्था के अध्यक्ष अप्पाराव, संस्था की महिला सदस्य एवं ट्यूशन छात्राएं शामिल हुईं।

## विशाखापत्तनम को प्रदूषण मुक्त शहर बनाने में मदद करें

### –शहर के मेयर गोलागनी हरि वेंकटकुमारी



**विशाखापट्टनम (विशाखा समाचार) :** महापौर गोलागानी हरि वेंकट कुमारी ने शहर के लोगों से विशाखापत्तनम को प्रदूषण मुक्त शहर बनाने में सहयोग करने की अपील की। सोमवार को वह अपने कैंप कार्यालय से सार्वजनिक परिवहन प्रणाली, एपीएसआरटीसी बस में जीवीएमसी मुख्यालय पहुंची और सभी के लिए एक मिसाल कायम की।

इस अवसर पर शहर के मेयर ने कहा कि शहर में बढ़ते प्रदूषण को देखते हुए प्रदूषण नियंत्रण के लिए जीवीएमसी प्रशासन द्वारा सप्ताह में एक दिन सार्वजनिक परिवहन का उपयोग करने के निर्णय के अनुसार जीवीएमसी अधिकारी और कर्मचारी सार्वजनिक परिवहन का उपयोग कर रहे हैं। . इको–विजाग विकास के संदर्भ में इको–जीरो प्रदूषण कार्यक्रमों के हिस्से के रूप में, जीवीएमसी नियमित रूप से विशाखापत्तनम के पर्यावरण संरक्षण और प्रदूषण नियंत्रण के लिए कई जागरूकता कार्यक्रम चलाती है। शहर के मेयर ने सभी से शहर में प्रदूषण को नियंत्रित करने के लिए सरकार, निजी कार्यालयों, उद्योग मालिकों, स्वयंसेवी संगठनों और शहर के लोगों से सहयोग करने की अपील की।

## विशाखापट्टनम इस्पात संयंत्र को और राहत



**विशाखापट्टनम (विशाखा समाचार) :** अधिकारियों ने कहा उड़ीसा खनिज निगम के तहत बेलकुंडी लोहा और मैंगनीज अयस्क खदानों को विशाखा इस्पात संयंत्र को आवंटित करने के लिए उड़ीसा खनिज विकास निगम की जनसुनवाई सफल रही। इस मामले के लंबे समय से लंबित रहने को मिल का पत्थर साबित हुआ है। निदेशक परियोजना संचालक परियोजना कार्य प्रबंध और ओएमडीसी के अधिकारियों ने कहा कि उन्होंने इसके लिए कड़ी मेहनत की है। कई अधिकारियों और श्रमिक नेताओं ने इस्पात संयंत्र यूनियन के नेता यूएन बेहरा और उनकी टीम के प्रयासों की काफी से सराहना की गई है।

एक बार इतिहास पर नजर डालें तोरू विशाखापट्टनम इस्पात संयंत्र के पास पूर्वी इन्वेस्टमेंट लिमिटेड में 51: हिस्सेदारी के साथ मालिकाना हक भी है। ओएमडीसी में जहां ई आई एल प्लीज हिस्सेदारी 51: है। वही विशाखा इस्पात की हिस्सेदारी सबसे ज्यादा 26: है। ओं एमडीसी की सबसे बड़ी लोहा और मैंगनीज खदान बेलकुंडी उड़ीसा के बरफिल क्योंझर जिले में 1276 हेक्टर में फैली हुई है। उत्पादन क्षमता 1.8 मिलियन टन प्रतिवर्ष है। इससे इस्पात अधिकारियों और श्रमिक संगठन नेताओं की उम्मीद है कि भविष्य में विशाखापट्टनम को इस्पात और लोहा अयस्क समस्या से बड़ी राहत मिलेगी।

इस बीच आंध्र प्रदेश के मुख्यमंत्री चंद्रबाबू नायडू ने अपने दिल्ली दौरे के दौरान इस्पात मंत्री कुमार स्वामी आर्थिक मंत्री निर्मला सीतारमण एवं प्रधानमंत्री नरेंद्र मोदी से मिलकर विशाखापट्टनम इस्पात संयंत्र के निजीकरण पर अंकुश लगाने को कहा है! माना जा रहा है कि आने वाले दिनों में विशाखापट्टनम इस्पात संयंत्र के लिए अच्छे दिन आ रहे हैं।

## गोकाराजू गंगाराजू ने एक करोड़ रुपए का दान दिया।



**अमरावती (विशाखा समाचार) :** अमरावती पूर्व सांसद लैला ग्रुप के अध्यक्ष डॉक्टर गोकाराजू गंगा राजू ने एक करोड़ रुपए का दान दिए। राज्य के विद्या शाखा मंत्री लोकेश ने शनिवार को एक्स मंच पर उनके उधर सहयोग के लिए उन्हें धन्यवाद दिया। उन्होंने कहां की चंद्रबाबू नायडू के नेतृत्व में हर कोई बेहतर आंध्र प्रदेश के निर्माण में भाग ले रहे हैं। लोकेश ने कहा, हम अन्ना कैंटीन के रखरखाव के लिए पूर्व सांसद गंगारा. जू के 1 करोड़ रुपये के योगदान की सराहना करते हैं।

## रेल में यात्रा करना आम गरीबों के लिए नामुमकिन है



**विशाखापट्टनम (विशाखा समाचार) :** विशाखापट्टनमरू गरीबों के लिए रेल परिवहन एक मुख्य साधन है जो श्रमिकों और गरीबों को देश के एक हिस्से से दूसरे हिस्से तक पहुंचना है। आज रेल में लोगों को बैठने के लिए सही जगह की व्यवस्था नहीं है। गरीब आदमी आरक्षण देबो में नीचे एवं शौचालय के पास बैठकर यात्रा कर रहे हैं। जो एक गंभीर मामला है। आज भारतवर्ष आजाद होकर 78 वर्ष हो चुके हैं लेकिन हमें पूरी आजादी नहीं मिली। आज भारतीय रेलवे में 90: आरक्षण डिब्बे हैं। जिसके वजह से सामान टिकट खरीदने वाला. को गाड़ी में जगह मिलन एवं कठिनाइयों का सामना करना पड़ रहा है। उदाहरण के लिए सिकंदराबाद भुवनेश्वर के बीच चलने वाली गाड़ियों में सामान्य लोगों को यात्रा करना नामुमकिन है। अब भारत सरकार रेल मंत्रालय को चाहिए कि अधिक से अधिक सामान्य डिब्बो वाली गाड़ियों को चलनी चाहिए। ताकि आम गरीबों के लिए राहत होगी।

## *तेलुगु भाषा के महान कवि काशीभटाला वेणुगोपाल अब नहीं रहे*



**करनूल (विशाखा समाचार) :** मशहूर कवि और लेखक काशीभाटला वेणुगोपाल का निधन हो गया है। वह पिछले कुछ समय से बीमार थे। उन्होंने कई पुस्तकों की रचना की। उन्होंने असत्यनिकी आवला , तपना, स्पर्श रेखालु और अनेक पुस्तकों की रचना की है।

## बहुत बढ़िया विशेष आकर्षण के रूप में फोटो पत्रकारों की प्रदर्शनी।



**विशाखापट्टनम (विशाखा समाचार) :** बहुत बढ़िया विशेष आकर्षण के रूप में फोटो पत्रकारों की प्रदर्शनी।

विश्व फोटोग्राफी दिवस के अवसर पर विशाखा फोटो जर्नलिस्ट एसोसिएशन द्वारा बीच रोड पर विशाखा संग्रहालय में आयोजित एक विशेष फोटो प्रदर्शनी ने आगंतुकों का मनोरंजन किया। सोमवार से दो दिनों तक चलने वाली फोटो प्रदर्शनी में शहर की कई तस्वीरें शामिल हैं। इस हद तक, सिम्हाचलम देवस्थानम के न्यासी बोर्ड के पूर्व सदस्यों, विशाखापट्टणम अंतर्राष्ट्रीय हवाई अड्डे के सलाहकार बोर्ड के सदस्यों, नेशनल एसोसिएशन ऑफ जर्नलिस्ट्स के सचिव गंटला श्रीनुबाबू ने इस फोटो प्रदर्शनी को देखा और अगले पत्रकारों से बात की। उन्होंने कहा कि यह प्रदर्शनी जहां एक ओर शहर के विकास से जुड़ी तस्वीरों के साथ कई समस्याओं को दर्शाती है, वहीं दूसरी ओर कई उपलब्धियों की प्रेरणा भी देती है। उन्होंने कहा कि अगर हम इस प्रदर्शनी को देखेंगे तो हमें पिछले साल हुई कई घटनाएं याद आ जाएंगी। इस अवसर पर गंटला श्रीनु बाबू ने विशाखा फोटो जर्नलिस्ट एसोसिएशन को विशेष बधाई दी।

विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - के.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

# 31న వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినాలో మహిళా న్యాయవాదులకు వర్క్ షాప్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 31న వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినాలో మహిళా న్యాయవాదుల కోసం వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి హాజరుకానున్నారని మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పు అనురాధ, కార్య దర్శి పి.హేమామాలిని వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మహిళా న్యాయవాదులకు వర్క్ షాప్ ఉంటుందని, విశాఖ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ రవి నాథ్ ఢిల్వారి, గౌరవ అతిధిగా తెలంగాణ హై కోర్ట్ అర్థ శ్రీమతి జస్టిస్ ప్రియాదర్శిని, ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ వి ఎస్ భానుమతి, ఆంధ్ర ప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి హాజరుకానున్నట్టు తెలిపారు. అలాగే స్పెషల్ అతిథులుగా విశాఖ బార్ అసోసియేషన్ నుండి హై కోఆర్ట్ ఆఫ్ ఆంధ్రా ప్రదేశ్ కు ఎలివేట్ అయిన ప్రముఖులకు సన్మానాలు, అసోసియేషన్ బ్రోచర్ రిలీజ్, ముఖ్య అతిధి హస్తాలతో లోగో ఆవిష్కరణ ఉంటుందన్నారు అదే విధంగా ముఖ్య అతిధుల ద్వారా యువ మహిళా న్యాయవాదుల అభ్యున్నతికి సమాజంలో మహిళలపై పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో మెళుకువలపై విస్తృత ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు. మహిళల ప్రాముఖ్యతపై మహిళా న్యాయ వాదుల ద్వారా చైతన్యం కల్పిస్తామన్నారు.

అదే విధంగా చిన్నారులపై జరుగుతున్న అకృత్యాలపై, గృహ హింస మీద కూడా మహిళలకు అవగాహన కలిగిస్తామని తెలిపారు. ఈ వర్క్ షాప్ కి 300కి పైగా మహిళ న్యాయవాదులు విచ్చేయనున్నారని వెల్లడించారు. అలాగే వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా న్యాయవాదులు అందరూ కలిసి సమాజంలోని అసమానతలు, వివక్షలకు గురి అవుతున్న మహిళల అభ్యున్నతికి, మహిళా న్యాయవాదుల ద్వారా మహిళల ఔన్నత్యాన్ని పెంపొందింది సహాయ సహకారాలు, న్యాయపరమైన సహాయం, ఆర్థిక, సాంఘిక చేయూత నిచ్చే ఉద్దేశంతో అసోసియేషన్ ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు నాగ శ్రీ, ఎన్. రాధా రాణి, హేమలత, పద్మా బాయి, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తిచెందేలా వినతులు పరిష్కరించబడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు సంతృప్తిచెందేలా వినతులు పరిష్కరించ బడాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.

స్థానిక సంస్థల శాసనమండలి నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో కె.మోహన్ కుమార్,ఆర్డీఓ డి.హుస్సేన్ సాహెబ్, జీవిఎంసి, పోలీస్ అధికారులు పాల్గొని అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 142 వినతులు అందాయి.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో అర్జీదారులు పీజీఆర్ఎస్ కు వస్తారన్నారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు అర్జీదారులు సంతృప్తిచెందేలా వినతులు పరిష్కరించ బడాలని హితవు పలికారు. అర్జీదారుల విజ్ఞప్తులపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. అర్జీదారులకు అధికారుల సమాధానం సరిగా లేకపోవడం, అరకొరగా ముగించడం వలన అర్జీలు పునఃప్రారంభం (రీ ఓపెన్) అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అటువంటి అర్జీలు జిల్లాలో ఏడు శాతం ఉన్నాయని, వాటికి తక్షణమే నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కి వచ్చిన వినతులను ప్రతి రోజూ అధికారులు పరిశీలించి, కనీసం రెండు అర్జీలైన పరిష్కరించాలని ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కెమయూర్ అశోక్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీఓడి.హుస్సేన్ సాహెబ్, ఎస్డీసీ టి.సీతారామ మూర్తి, డిఎంహెచ్ఓ డా.పి.జగదీశ్వర రావు,పీడి హౌసింగ్ డి.అఖిల, డిఈఓ ఎల్.చంద్రకళ, డిఎస్ఓ జి.సూర్యప్రకాశరావు,డిఎఫ్ఓ సీహెచ్.ధర్మరక్షిత్, వికలాంగుల సంక్షేమ అధికారి జె. మాధవి, బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, డిఐపిఆర్ఓ ఎస్వి.రమణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతం అమోఘం

## ప్రత్యేక ఆకర్షణగా ఫోటో జర్నలిస్టు ల ఎగ్జిబిషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా. బీచ్ రోడ్ లోని విశాఖ మ్యూజియంలో విశాఖ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా అలరించింది. సోమవారం నుంచి రెండు రోజులు పాటు నిర్వహించనున్న ఈ ఫోటో ఎగ్జిబిషన్ లో నగరానికి సంబంధించిన అనేక ఛాయ చిత్రాలు పొందుపరచబడ్డాయి. ఈ మేరకు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించి తదుపరి పాత్రికేయులతో మాట్లాడారు.విశాఖ ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఆద్యంతం అద్భుతంగా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఒకవైపు నగరాభివృద్ధికి సంబంధించిన ఫోటోలు తో పాటు మరోవైపు పలు సమస్యలను ప్రతిబింబిస్తూ, ఇంకోవైపు అనేక విజయాలకు స్ఫూర్తిగా నిలిచింది అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను సందర్శిస్తే గత ఏడాదిగా జరిగిన అనేక సంఘటనలు మనకు గుర్తుకు రావడం ఖాయం అన్నారు. ఈ సందర్భంగా విశాఖ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ కు గంట్ల శ్రీను బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# దివ్యాంగుల పెన్షన్ బోగస్ సదరం సర్టిఫికెట్ల పై విచారణ జరపాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గత వైసిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగ పెన్షన్ లో బోగస్ సదరం ధ్రువీకరణలతో నాటి వైసిపి నేతల సిఫార్సులతో సచివాలయ సిబ్బంది ఎడా పెడ పింఛన్లు మంజూరు చేసి దొంగ సర్టిఫికెట్లతో ఐదు సంవత్సరాలు పెన్షన్లు పొందారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలియజేశారు. వైకాపా చెందిన కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు కూడా పెన్షన్లు పొందుతున్నారని, దీనివల్ల అర్హులైన దివ్యాంగులు ఎంతోమంది పింఛన్లు అందక అల్లాడుతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. 2022 డిసెంబర్లోఈ పెన్షన్లపై ఈ సర్వే చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సర్ఫ్) అధికారులు అనర్హులు భారీగా ఉన్నట్లు తేల్చి ప్రభుత్వానికి నివేదించారని, వైసిపి ప్రభుత్వంఆ నివేదికను తొక్కు పెట్టిందని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని సదరు నివేదికను పరిశీలించి విచారణ చేసి అనర్హులుగా ప్రకటించాలని వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లాలో సచివాలయుల వారీగా మొత్తం పింఛన్దారులను ఇంటింటికి వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేసి సెప్టెంబర్ నెల పింఛన్లను ఇవ్వాలని, అదే సమయంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో దివ్యాంగులకు కక్ష సాధింపుతో రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని, గతంలో దరఖాస్తు చేసిన దివ్యాంగ పెన్షన్ల అప్లికేషన్లు పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకటరావు కోరారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ల అర్హతకు సదరం ధ్రువీకరణ పత్రం ప్రామాణికం కావడం వల్ల చాలా చోట్ల అవకతవకలకు పాల్పడ్డారని, వైద్య అధికారుల సైతం వేలాది రూపాయలు తీసుకొని ధ్రువీకర పత్రం ఇచ్చేసారని,దీనిలో మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువైందని,దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం ఉందని, అనార్హులు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని తక్షణం తొలగించి నిజమైన అర్హులకు ఏ రాజకీయ ఏ రాజకీయ పార్టీ అయినప్పటికీ ఇవ్వవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని వెంకటరావు సత్యనారాయణ రవీంద్ర అన్నారు.

# హత్యకు గురైన మెడికల్ విద్యార్థినికి న్యాయం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యాచారం ఆపై హత్యకు గురైన మెడికల్ విద్యార్థినికి న్యాయం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, అలాగే 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు డిమాండ్ చేశారు.

సోమవారం మల సంఘాలు ప్రజా సంఘాలు వేదుక విద్యార్థులు చేస్తున్న నిరసన దీక్షలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు.

అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కళ్లకు నల్లగంతల కట్టుకుని తాను నిరసన చేపట్టారు.

సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఈనెల 9న కోల్కతాలోని ఆర్ జి కర్ మెడికల్ కాలేజీలో మెడికల్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య సంఘటనలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఈ సంఘటనపై తీవ్రస్థాయిలో ఆందోళన చేపడుతున్న వైద్యులకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

ఈ కేసును సిబిఐ సత్వరమే విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అత్యాచార నిందితులకు క్షమాభిక్ష పెట్టడం వల్ల ప్రభుత్వాలు నిందితులను వెనకేసుకొస్తున్నట్లుగా పేర్కొన్నారు.

కళాశాలలో, పాఠశాలల్లో, పని ప్రదేశాలలో, బహిరంగ ప్రదేశాలలో మహిళలకు భద్రత లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాలు దేనని వెల్లడించారు.

హెల్త్ కేర్ వర్కర్స్ భద్రత విషయమై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూచించిన విధానాలను ప్రభుత్వాలు ఆమోదించాలని కోరారు.

జి కే కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు.

నిందితుడిని ఉరితీస్తే మరొకరు ఇటువంటి ఘటనకు పాల్పడే అవకాశం ఉండదని చెప్పారు. నిందితుడు కూడా తనను చంపేమంటూ చెబుతున్నాడని అటువంటి సైకోలను రోడ్లమీద తిరగనివ్వకూడదని చెప్పారు. ఒక మహిళ ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో ఈ ఘటన జరగడం చాలా దారుణమని అన్నారు. కార్యక్రమంలో పలు మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, పలువురు మెడికల్ విద్యార్థులు, వైద్యులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంతో ముగ్గురు గిరిజన విద్యార్థుల మృతి

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామంలో ఓ మత సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న వసతి గృహంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ముగ్గురు గిరిజన విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఫుడ్ పాయిజనింగ్ అవ్వడంతో మృతి చెందిన విషయంపై గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి స్పందిస్తూ అస్వస్థతకు గురైన మిగిలినవాళ్లకి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కైలాస పట్టణంలోని ఒక మత సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్లో ఉంటూ 86 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో చదువుకుంటున్నారని, వసతి గృహంలో కల్తీ ఆహారం తిని ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు ఒక బాలుడు ఉన్నాడన్నారు. చింతపల్లి మండలంలోని కిటుముల పంచాయతీ నిమ్మలపాలెం గ్రామానికి చెందిన తాబేలు జాషువా, అదే పంచాయతీ జంగం చెట్టు గ్రామానికి చెందిన కొర్ర సద్దు అలాగే కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీలోని రెల్లల పాలెం గ్రామానికి చెందిన గెమ్మెలి భవాని లు మృతిచెందడం బాధాకరమని, ఈ హాస్టల్లో మొత్తం 86 మంది ఉంటున్నారని, వీరిలో 27 మంది విషాహారం తిని అస్వస్థతకు గురయ్యారని, వీరిలో విషమ పరి స్థితిలో ఉన్న ఐదుగురిని సోమవారం ఉదయం విశాఖ కేజీహెచ్కి తరలించారని, వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని, ఎవరైతే గిరిజన విద్యార్థులు మరణించారో ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైద్య అధికారులకు అభినందనలు తెలిపిన కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు లకు సంబంధించిన సర్టిఫికెట్స్ ను జిల్లా ఆసుపత్రి మూడు (3) సాధించడం అభినందించదగిన విషయమని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అధికారు లకు డాక్టర్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జిల్లా ఆసుపత్రికి -3బీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు-16బీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లకు- 2బీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు-7 సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రదానం చేసి వైద్య అధికారులకు, ఎంఎల్ హెచ్పి లు కు డాక్టర్లకు అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. బాలాజీ , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాసరావు, డిపిఎమ్ఓ ఎన్హెచ్ఎం, డి ఐ ఓ, ఇతర వైద్య శాఖ అధికార్లు , మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ అధ్యక్షతన సమీక్షా సమావేశంలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే జోగారావు




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన నేడు జడ్పీ సమావేశ మందిరంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ భేటీలో ప్రధానంగా ఆయా నియోజకవర్గాల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన పలు కీలక అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఎమ్మెల్సీ సభ్యులు పెనుమత్స సురేష్ బాబు , పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు , కొప్పులవెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడు బాబులతో పాటు పలువురు జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు వెంట పాల్గొనడం జరిగినది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.